www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శుక్రవారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, 08, మార్చి 2024

సంపుటి: 5 సంచిక: 288, పేజీలు: 12, వెల: రూ.5/-






## ఎమ్మెల్సీల నియామకం చెల్లదు

- ఎమ్మెల్సీలను నియమించే అధికారం కేబినేట్‌దే
- అభ్యంతరాలు ఉంటే తిప్పి పంపాలే తప్ప..
- కోదండరామ్, అలీఖాన్‌ల నియామకం చెల్లదు
- గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టిన హైకోర్టు



**హైదరాబాద్,మార్చి7(వెలుతురు):** ఎమ్మెల్సీల నియామకాలపై తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. భారాస ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ మంత్రిమండలి తీర్మానం చేసింది. దాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. భారాస నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అనంతరం రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసి గవర్నర్ వద్దకు పంపింది. రాష్ట్ర మంత్రిమండలి సిఫార్సును అనుసరించి వారి పేర్లను తమిళిసై ఆమోదించారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం కూడా లభించడంతో వారి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే దీన్ని సవాల్ చేస్తూ మిగతా..2లో

### రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు

## సిఎం శంకుస్థాపన

- బిఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో అభివృద్ధి వెనక్కి
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కోరుతూనే ఉంటా
- ఉత్తర తెలంగాణ ముఖచిత్రం మారుతుందని వెల్లడి

**హైదరాబాద్,మార్చి7(వెలుతురు):** పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకుందని అన్నారు. దీంతో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టిందని మండిపడ్డారు. గురువారం నాడు సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు. భూముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిగతా..2లో

## మానవ బాంబులు నీ పక్కనే ఉన్నాయ్..

- వారే నిన్ను ఖతం చేస్తారు జాగ్రత్త
- రేవంత్ వ్యాఖ్యలు నీచంగా ఉన్నాయి
- కాళేశ్వరం రిపేర్ చేయకుండా డ్రామాలా..?
- కరీంనగర్ బీఆర్ఎస్ సభలో కెటిఆర్ విమర్శలు



**కరీంనగర్,మార్చి7(వెలుతురు):** మానవ బాంబులు ఎక్కడో లేరు.. రేవంత్ రెడ్డి పక్కనే ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఖమ్మం, నల్లగొండ మానవ బాంబులే రేవంత్‌ను ఖతం చేస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నిన్న గాక మొన్న మోదీ తెలంగాణకు వచ్చారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మరోచోట పర్యటించి, ఒకట్రెండు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. మిగతా..2లో

### చదువుమీద పెట్టేది

## ఖర్చు కాదు.. పెట్టుబడి

- అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి
- దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇండ్లు
- ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా చర్యలు
- ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్‌లో గురుకులాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవం




**హైదరాబాద్,మార్చి7(వెలుతురు):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారన్నారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని ఆయన వ్యాఖ్యానించారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో రెసిడెన్షియల్ మిగతా..2లో

## అత్యవసర కేబినెట్ భేటీకి కేజ్రీవాల్ పిలుపు

- కేజ్రీవాల్ నివాసంలో కేబినెట్ భేటీ



**న్యూఢిల్లీ,మార్చి7(వెలుతురు):** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర కేబినెట్ భేటీకి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం 4 గంటలకు మంత్రివర్గం సమావేశం కానుంది. కేజ్రీవాల్ నివాసంలో కేబినెట్ భేటీ జరగనుంది. ఇదిలా ఉంటే త్వరలోనే దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. అత్యధిక సీట్లు సాధించేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ సన్నద్ధమవుతోంది. ప్రాముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఏడు లోక్‌సభ స్థానాలు కైవసం చేసుకునేందుకు ఆప్ పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా ప్రజలను మచ్చిక చేసుకునేందుకు ఓటర్లపై వరాలు కురిపించేందుకు కేజ్రీవాల్ సర్కార్ రెడీ అవుతోంది. ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. అయితే త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మరింత లబ్ధిపొందేందుకు విద్యుత్ సబ్సిడీ మిగతా..2లో

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

- డీఏ 50 శాతానికి పెంపు



**న్యూఢిల్లీ,మార్చి7(వెలుతురు):** 7వ వేతన సంఘం ప్రతిపాదనల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెరిగింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 50 శాతానికి డీఏ పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర మంత్రివర్గం సమావేశంలో డీఏ పెంపుపై నిర్ణయం తీసుకున్నారు. 7వ వేతన సంఘం సిఫారసుల ప్రకారం డీఏ 50 శాతానికి చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి మిగతా..2లో



# ఎమ్మెల్సీల నియామకం చెల్లదు

**మొదటిపేజీ తరువాయి..**

దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై నిర్ణయం వెలువడే వరకు ఈ నియామకాలు ఆపాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్లు, రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ కార్యాలయం తరఫున న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం పునఃసమీక్షించుకోవాలని సూచించింది. గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నేరుగా తిరస్కరించకుండా.. తిరిగి పంపించాల్సిందని కోర్టు అభిప్రాయపడింది.

కొత్తగా ఎమ్మెల్సీల నియామక ప్రక్రియ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను సూచిస్తూ గత ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను 2023, సెప్టెంబర్ 19న గవర్నర్ తమిళిసై రిజెక్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే, కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ ల నియమించింది. ఈ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్ పై విచారణ తేలేంత వరకు ఎమ్మెల్సీల నియామకాలను ఆపాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయించవద్దని మండలి చైర్మన్ ను ఆదేశించింది. దాంతో కోదండరామ్, అమీర్ అలీఖాన్ ల ప్రమాణ స్వీకారానికి బ్రేక్ పడింది.

# చదువుమీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి

**మొదటిపేజీ తరువాయి..**

స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు విడి విడిగా ఉండేవని, దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చేరిపేయాలనుకుంటున్నామని, పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ లో శంకుస్థాపన చేసామన్నారు అంతేకాకుండా..'చదువుమీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి.. చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వచ్చాయి. లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును ఆమోదించింది జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమార్. తెలంగాణ రాష్ట్రమంతా మీరా కుమారిని ఎప్పుడూ గుర్తుచేసుకుంటుంది. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. ఒకసారి దొరల చేతిలో ఉంటే.. ఒకసారి దళితుల చేతుల్లో ఉంటుంది. దొరలకు ఇష్టం ఉన్నా లేకున్నా ఇవాళ అసెంబ్లీలో గడ్డం ప్రసాద్ గారిని అధ్యక్షా అని పిలవాల్సిందే.. కొందరు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారు. అసలు ఆ ప్రశ్నించే హక్కును, అధికారాన్ని కల్పించింది కాంగ్రెస్ పార్టీనే.. చదువును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు. చదువే లక్ష్యంగా పెట్టుకుని ఉన్నత శిఖరాలకు ఎదగండి' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# అత్యవసర కేబినెట్ భేటీకి కేజ్రీవాల్ పిలుపు

**మొదటిపేజీ తరువాయి..**

పథకాన్ని విస్తరించాలని కేజ్రీవాల్ ప్రభుత్వం ఆలోచిస్తోంది. 201-400 యూనిట్లు వాడే విద్యుత్ వినియోగదారులకు 50 శాతం సబ్సిడీ కల్పించాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే కేజ్రీవాల్ ఎమర్జెన్సీ కేబినెట్ భేటీకి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో 201-400 యూనిట్లు విద్యుత్ ఉపయోగించే ప్రజలకు 50 శాతం రాయితీకి మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ఇదిలా ఉంటే ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురైంది. ఈనెల 16న ఈడీ విచారణకు హాజరుకావల్సిందేనని ఆదేశించింది. ఇప్పటికే ఇన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన ఎనిమిది సమన్లకు కేజ్రీవాల్ స్పందించలేదు. మరీ ఈసారైనా హాజరవుతారో లేదో చూడాలి.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

**మొదటిపేజీ తరువాయి..**

చెల్లించాల్సిన ఇంటి అద్దె భత్యం, పిల్లల విద్యా భత్యం, రవాణా భత్యం కూడా పెరుగుతాయి. హోమ్ పే ప్యాకెట్ అమలు చేసినప్పుడు డీఏ, డీఆర్ పెంపుదల 2024 జనవరి 1 నుంచి అమలులోకి వస్తుంది. మునుపటి నెలల బకాయిలతోపాటు పొందుతారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం పారిశ్రామిక కార్మికుల కోసం తాజా వినియోగదారుల ధరల సూచిక ఆధారంగా లెక్కిస్తారు. కార్మిక మంత్రిత్వ శాఖకు చెందిన లేబర్ బ్యూరో ప్రతి నెలా ఈ డేటాను ప్రచురిస్తుంది. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా జనవరి, జూలైలో సంవత్సరానికి రెండుసార్లు డీఏను సవరిస్తుంది. 2023 అక్టోబర్ లో కేంద్ర కేబినెట్ డీఏ 4 శాతం పెంచింది. దీంతో 46 శాతానికి చేరింది. డీఏ పెంపునకు గ 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల ఆధారంగా గుర్తింపు పొందిన ఫార్ములానే అనుసరిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ అదనపు వాయిదాను విడుదల చేయడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 2023 జూలై 1 ధరల పెరుగుదలను భర్తీ చేయడానికి ప్రాథమిక చెల్లింపు, పెన్షన్‌లో ప్రస్తుతం ఉన్న 42 శాతం రేటు కంటే 4 శాతం పెరుగుదలను సూచిస్తుంది. 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల ఆధారంగా ఆమోదించారు డీఏ, డీఆర్ రెండింటి కారణంగా కేంద్ర ఖజానాపై ప్రభావం సంవత్సరానికి రూ.12,857 కోట్లుగా ఉంటుంది. దీని వల్ల దాదాపు 48.67 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 67.95 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందుతారు.

# దూకుడు పెంచిన కాంగ్రెస్

- **యువతకు 5 ఎన్నికల హామీలు ప్రకటించిన రాహుల్**

**జైపూర్,మార్చి7(వెలుతురు):** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. దేశవ్యాప్తంగా యువతను ఆకట్టుకునే హామీలను ప్రకటిస్తోంది. కాంగ్రెస్ పార్టీ లీడర్ రాహుల్ గాంధీ గురువారం యువతకు 5 ఎన్నికల హామీలు ప్రకటించారు. రాజస్థాన్ లో బన్వారాలో సాగుతున్న భారత్ జోడో యాత్రలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో కలిసి యువతపై హామీల ఝల్లు కురిపించారు. దేశవ్యాప్తంగా మొత్తం 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు మేం గుర్తించాం.. పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే.. మొదటి హామీగా ఉద్యోగాల భర్తీపైనే సంతకం ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ వర్గాలతో 90 శాతం ఉద్యోగాలను నింపుతామని ప్రకటించారు. రెండో హామీగా ..రైట్ టు అప్రెంటిషిప్..గతంలో కాంగ్రెస్ హయాంలో ఉపాధి హక్కుగా ఉపాధి హామీ పథకం తెచ్చాం..అదే తరహాలో ఇప్పుడు యువతకోసం రైట్ టు అప్రెంటిషిప్ కల్పిస్తామని హామీ ఇచ్చారు రాహుల్ గాంధీ. ప్రతి గ్రాడ్యుయేట్ లేదా డిఎలోమా హెల్డర్ ఈ హక్కుకు అర్హులు అని ప్రకటించారు. ప్రతి గ్రాడ్యుయేట్, డిఎ÷-లోమా హోల్డర్ ప్రైవేట్ కంపెనీ లేదా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏడాది పాటు అప్రెంటీస్ షిప్ పొందుతారని దీనికి రూ. 1 లక్ష



ఇస్తామని చెప్పారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది యువతకు సహాయం చేస్తుందన్నారు రాహుల్ గాంధీ. ఇక మూడో హామీగా.. పేపర్ లీక్ లు కాకుండా పరీక్షల నిర్వహణకు ప్రామాణికమైన చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ చట్టం కింద ప్రైవేట్ కంపెనీలకు ఔట్ సోర్సింగ్ ఉండదన్నారు. నాల్గో హామీగా రాజస్థాన్ లోని అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం ఆమోదించిన గిగ్ వర్కర్ల చట్టాన్ని జాతీయ స్థాయిలో అమలు చేస్తామన్నారు రాహుల్ గాంధీ. ఈ చట్టం ద్వారా గిగ్ వర్కర్లకు నిర్దిష్ట హక్కులను కల్పిస్తుందన్నారు. అంటే రాష్ట్రంలో ఉపాధి, నమోదు, సాధారణ నిర్దిష్ట సామాజిక భద్రతా పథకాలకు అందేలా చేస్తుందన్నారు. ఇక ఐదో హామీగా 'యువ రోష్నీ పథకం'.. ప్రధాని మోదీ ప్రభుత్వం స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియాతో కేవలం ఇద్దరు ముగ్గురు బిలియనీర్లు మాత్రమే లబ్ది పొందారు.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే యువ రోష్నీ పథకం కింద స్టార్టప్ ఫండ్ రూ. 5వేల కోట్లు కేటాయిస్తామన్నారు.

ఈ నిధి ప్రతి జిల్లాలో అందుబాటులో ఉంటుందన్నారు. 2022-23 లో తాను చేసిన భారత జోడో యాత్రలో అతిపెద్ద సమస్య నిరుద్యోగం అని నిరుద్యోగం, పేపర్ లీక్ ల గురించి యువత తనకు ఫిర్యాదు చేశారని యువత సమస్యలు తీర్చడమే లక్ష్యంగా తాము ముందుకెళతామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించారు.

# రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు సీఎం శంకుస్థాపన

**మొదటిపేజీ తరువాయి..**

జాప్యం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే తక్షణమే తాము అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం కూడా తమకు సహకరించిందని వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి పనిని చేశారా? అని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలని అన్నారు. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగానని.. రాజకీయాల కోసం కాదని చెప్పారు. ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే అని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. ఈ ఎలివేటేడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని అన్నారు. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలని.. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ పోరాటం ఫలించిందని మాజీమంత్రి కేటీఆర్ అంటున్నారు... ఆయన ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో వ్యంగ్యంగా పోస్టులు పెట్టుడు తప్పితే ఆయన చేసిందేమి లేదని ధ్వజమెత్తారు. తాము కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తే కేటీఆర్ పోరాటం చేశారని చెప్పుకుం టున్నారని విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అభివృద్ధి కోసం భవిష్యత్ లోనూ కేంద్రం సహకారాన్ని కోరుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. 11.3 కిలో మీటర్లు పొడవున 6 లేన్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలన్నారు. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలని.. ఆయన దీక్షకు దిగితే మా కార్యకకర్తలే కెటిఆర్ ను కంచె వేసి కాపాడుతారని సీఎం రేవంత్ అన్నారు. అంతకుముందు నగరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవంలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన. .దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని చెప్పారు. జగ్జీవన్ రామ్



ప్రభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చదువు మీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వచ్చాయన్నారు.కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. ఒకసారి దొరల చేతిలో ఉంటే.. ఒకసారి దళితుల చేతుల్లో ఉంటుందన్నారు. దొరలకు ఇష్టం ఉన్నా లేకున్నా అసెంబ్లీలో గడ్డం ప్రసాద్ ను అధ్యక్షా అని పిలవాల్సిందేనన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ ప్రభుత్వం, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్పూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విడివిడిగా ఉండేవని తెలిపారు రేవంత్. దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చేరిపేస్తామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ లో శంకుస్థాపన చేశామన్నారు. చదువును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు.. చదువే లక్ష్యంగా పెట్టుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రేవంత్ రెడ్డి చెప్పారు.

# మానవ బాంబులు నీ పక్కనే ఉన్నాయ్..

మొదటిపేజీ తరువాయి..

ఆ సందర్భంగా రేవంత్ మాట్లాడిన మాటలు, నిన్న కూడా పాలమూరులో మాట్లాడిన మాటలు వినే ఉంటారు. మూడు నెలలుగా ఆయన మాటలు గమనిస్తూనే ఉన్నారు. ఆవేశంతో ఊగిపోతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలో ఉండి ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.నేను జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా. పిచ్చిపచ్చిగా మాట్లాడితే.. గొంతు కొస్తా.. కడుపు చింపుతా.. మీ పేగులు మెడల వేసుకొని తిరుగుతా.. మా ప్రభుత్వాన్ని ఏమన్న జేస్తే మానవ బాంబులైతాం అని రేవంత్ అంటున్నారు. ఆయన మాటలు వింటుంటే చాలా విచిత్రంగా అనిపిస్తుంది. జేబుల్లో కత్తెర్లు పెట్టుకుని.. జేబు దొంగలు తిరుగుతరు. కానీ ఆయన జేబుల కత్తెర్లు పెట్టుకుని తిరగడం ఏంటో అర్థం కావడం లేదు. అలాంటోడు మన ముఖ్యమంత్రి అని కేటీఆర్ విమర్శించారు. గతంలోనూ సెక్రటేరియట్‌లో మాట్లాడుతూ.. ఇక్కడ లంకె బిందెలు ఉన్నాయనుకొని వచ్చాను అని రేవంత్ అన్నారు. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు. ఈ లంకె బిందెల కథ, జేబుల కత్తెర్ల కథ అర్థం కావడం లేదు. నీ పక్కనే నల్లగొండ బాంబు, ఖమ్మం మానవ బాంబులు ఉన్నాయి. వాళ్లే నిన్ను ఖతం చేస్తారు. మేం ఏం చేయం. నీవు ఐదేండ్లు ఉండాలి.. నీవు ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలకు కూడా తెలియాలి ఎవరు గాడిదనో.. ఎవరు గుర్రమో.. రేవంత్ పాలన చూసిన తర్వాతనే మన నాయకుడు కేసీఆర్ గొప్పతనం, ఆ విలువ ఏందో తెలుస్తది. బీపీ పెంచుకుని ఆగమాగం కాకు.. బీపీ గోలి వేసుకుని హాయిగా కూర్చో అని రేవంత్‌కు సూచించారు. నీకు ప్రమాదం కాంగ్రెస్ నాయకులతోనే. హామీలు అమలు చేయకపోతే వెంబడపడుతాం.. వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఇకపోతే నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాలం మంచిగా కాలేదు.. కరువు వస్తున్నది.. అందరం కలిసి ఎదుర్కొందాం అంటున్నాడు. ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణలోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులు, రైతుల దుస్థితి పట్ల కేసీఆర్‌కు పూర్తిస్థాయి అవగాహన ఉంది. కాబట్టే రైతులకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేశారు. గతంలో ఎన్నో ఏండ్లు వరుస కరువు చూశాం. కేసీఆర్ ముందు చూపుతోనే ఆ కరువు మీద సంధించిన బ్రహ్మాస్త్రమే కాళేశ్వరం ప్రాజెక్టు. ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో రిపేర్లు చేసి ఉంటే చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్, మానకొండూరులో ఎండుతున్న పంటలకు ఆ నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుండే. ఈ సన్నాసి రేవంత్ రెడ్డికి మేడిగడ్డ, కాళేశ్వరం, మల్లన్నసాగర్ అంటే ఎంటో తెల్వదు. చెరువులు నింపుడు తెల్వదు. రైతుల పంటలు కాపాడుడు అంతకంటే తెల్వదు. అందుకే ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్న తర్వాత కూడా కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఊరురా చెప్పాలి. ఇదే టైంలో కేసీఆర్ ఉండి ఉంటే ఎ÷-లటైనా నీళ్లు తెచ్చి పంటలు కాపాడుతుండే. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే ఎల్ఎండీని ఖాళీ చేస్తున్నారు. భవిష్యత్‌లో కరీంనగర్‌లో కూడా గొంతు ఎండుతది.. డైలీ వాటర్ సప్లయి బంద్ అయితది. కేసీఆర్‌ను బద్నాం చేయడానికి ఇంత చిల్లర రాజకీయం సరికాదు అని కేటీఆర్ మండిపడ్డారు. గతంలో టీడీపీని ముంచిండు.. ఇప్పుడు కాంగ్రెస్‌ను కూడా ముంచేటట్టు ఉన్నారని ముస్లిం సోదరులు భావిస్తున్నారు. మోదీని రేవంత్ పొగడ్తలతో ముంచెత్తారు. ఆత్మగౌరవం కలిగిన ఏ తెలంగాణ బిడ్డ మాట్లాడని, ఒప్పుకోని మాటలు రేవంత్ మాట్లాడారు. రైతుబంధును కాపీ కొట్టి పీఎం కిసాన్ అని పెట్టుకున్నారు. మిషన్ భగీరథను చూసి హర్ ఘర్ జల్, మిషన్ కాకతీయను చూసి అమృత్ సరోవర్ అని పెట్టుకున్నారు. అలా అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా మారింది. అలాంటి తెలంగాణ మోడల్‌ను కించపరుస్తూ.. గుజరాత్ మోడల్‌ను చేస్తాం ఈ రాష్ట్రాన్ని అని రేవంత్ మాట్లాడుతున్నారు. అదానీని పొట్టుపొట్టు తిడుతాడు రాహుల్. నువ్వేమో అదానీతో ఆలయబలయ్ చేసుకుంటావ్. దిక్కుమాలిన పనులు చేసిన రేవంత్ ప్రభుత్వం.. 90 రోజుల్లోనే ప్రజాభిమానాన్ని కోల్పోయి ప్రజల్లో పలచన అయింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

# బీజేపీ కూటమిలోకి నవీన్ పట్నాయక్

## 15 ఏళ్ల తర్వాత బీజేడీ హింట్

**న్యూఢిల్లీ,మార్చి7(వెలుతురు):** ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్‌కి చెందిన బిజూ జనతాదళ్ (బీజేడీ), బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. ఈమేరకు చోటు చేసుకుంటున్న పరిణామాలు అందరిలోనూ ఇదే అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. 15 ఏళ్ల తర్వాత బీజేడీ ఎన్డీయే కూటమిలో చేరేందుకు చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికల్లో ఇరు పార్టీలు కలిసిపోటీ చేస్తాయనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, అధికారికంగా పొత్తుపై ఎలాంటి ప్రకటన రానప్పటికీ, రెండు పార్టీల నేతలు మాత్రం పొత్తుపై సంకేతాలు ఇస్తున్నారు. సీట్ల పంపకంలో చర్చలు విఫలమైన తర్వాత 11 ఏళ్ల రాజకీయ భాగస్వామ్యం తర్వాత 2009లో బీజేడీ ఎన్డీయే నుంచి వైదొలిగింది. ఒడిశాలో మొత్తం 21 లోక్‌సభ స్థానాలు, 147 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 13 స్థానాల్లో బీజేడీ, 8 స్థానాలు బీజేపీకి ఇచ్చే అవకాశం ఉందని బీజేడీ వర్గాలు తెలిపాయి. అయితే, బీజేపీ 9 లోక్‌సభ స్థానాలు, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 55 సీట్లను కోరుకుంటోంది. ప్రస్తుతం బీజేపీకి 8 మంది ఎంపీలు, 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బుధవారం నవీన్ పట్నాయక్, పార్టీ కీలక నేతలతో తన నివాసంలో 3 గంటల పాటు సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. మరోవైపు ఒడిశా బీజేపీ నాయకులు కూడా అమిత్ షా, జేపీ నడ్డాలతో సమాంతర సమావేశాలను నిర్వహించారు. సమావేశంలో వారు బీజేడీతో పొత్తు గురించి చర్చించినట్లు సమాచారం. బీజేడీ సమావేశం తర్వాత ఆ పార్టీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే దేబి ప్రసాద్ మిశ్రా మాట్లాడుతూ.. బీజేపీతో పొత్తు గురించి చర్చలు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఒడిశా ప్రజల ప్రయోజనాలకు బీజేడీ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇదే విషయాన్ని బీజేడీ సీనియర్, ప్రధానకార్యదర్శి అరుణ్ కుమార్ సాహూ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు.

పొత్తుపై కేంద్ర నాయకత్వం చర్యలు తీసుకుంటుందని బీజేపీ ఎంపీ జుయల్ ఓరమ్ తెలిపారు. 2019 ఎన్నికల్లో బీజేపీ 8 మంది ఎంపీలను గెలుచుకోగా.. 23 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. బీజేడీకి 12 ఎంపీ, 112 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. 1998లో బీజేడీ, బీజేపీతో పొత్తు పెట్టుకుంది, కంధమాల్ అల్లర్ల తర్వాత ఇరు పార్టీలు 2009లో విడిపోయాయి. ఆగస్ట్ 25, 28, 2008 మధ్య జరిగిన పెద్ద ఎత్తున హింసలో దాదాపు 40 మంది క్రైస్తవులు మరణించారు. 395 చర్చిలు ధ్వంసం చేయబడ్డాయి మరియు 600 గ్రామాలు దోచుకున్నాయి. అదనంగా, 5,600 కంటే ఎక్కువ ఇళ్లు లూటీ చేయబడ్డాయి మరియు 54,000 మందికి పైగా నిరాశ్రయులయ్యారు.

విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) నాయకుడు స్వామి లక్ష్మణానంద సరస్వతి, అతని నలుగురు అనుచరులను ముసుగులో వచ్చిన దుండగులు హత్య చేయడంతో అల్లర్లు ప్రారంభమయ్యాయి. వీరి హత్యకు మావోయిస్టులు కారణమని పోలీసులు ఆరోపించినప్పటికీ.. కంధమాల్ జిల్లాలోని స్థానికులు మాత్రం ఈ హత్యల వెనకాల క్రిస్టియన్ ఆదివాసీల హస్తం ఉందని భావించారు, దీంతో అల్లర్లు ప్రారంభయ్యాయి. సరస్వతి అనేక పాఠశాలలు, ఆశ్రమాలను స్థాపించారు. వీహెచ్‌పీ, సంఘ్ పరివార్ సంస్థలు క్రైస్తవం నుంచి తిరిగి హిందూ మతంలోకి రావడానికి చర్యలు తీసుకున్నాయి. ఇదిలా ఉంటే అల్లర్లకు ముందు డిసెంబర్ 2007న క్రిస్మస్ సందర్భంగా సంఘ్ పరివార్, క్రైస్తవులకు మధ్య ఘర్షణ జరిగింది.

వందలాది ఇళ్లు తగలబడ్డాయి, దీనికి ప్రతిగా క్రైస్తవ మూకలు, హిందువుల ఇళ్లను తగలబెట్టారు. అల్లర్లు జరిగిన ఒక ఏడాది తర్వాత 2009లో నవీన్ పట్నాయక్ బీజేపీ వాటాను 9 ఎంపీ స్థానాల నుంచి 6కి, అసెంబ్లీలో 63 నుంచి 40కి తగ్గించాలని ప్రతిపాదించాడు. దీంతో కంధమాల్ అల్లర్లకు కారణంగా బీజేడీ, బీజేపీతో తెగదెంపులు చేసుకోవాలని నిర్ణయించుకుంది. కంధమాల్ అల్లర్లలో దోషిగా 2010లో బీజేపీ ఎమ్మెల్యే మనోష్ ప్రధాన్‌తో సహా 18 మంది దోషులుగా తేలారు. ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించబడింది. అయితే, ఎన్డీయే నుంచి వైదొలిగినప్పటికీ నవీన్ పట్నాయక్ బీజేపీతో, ప్రధాని మోడీతో సఖ్యతతోనే ఉంటున్నారు. 2012, 2017, 2022లో జరిగి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులకు మద్దతు ఇచ్చారు. ఇటీవల జరిగిన ఒడిశా పర్యటనలో ప్రధాని మోడీ నవీన్ పట్నాయక్ తండ్రి బిజు పట్నాయక్‌కి నివాళులు అర్పించారు. రాష్ట్ర అభివృద్ధికి బిజూ బాబా సేవలు సాటిలేనివని ప్రధాని కొనియాడారు.

# 15 నుంచి ఒంటిపూట బడులు

## 18 నుంచి టెన్త్ పరీక్షలు

## ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వ విద్యాశాఖ

**హైదరాబాద్,మార్చి7(వెలుతురు):** వేసవి తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు అంటే విద్యా సంవత్సరం ముగిసే వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటి పూట బడులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నడపాలని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం పెట్టి పంపించాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. పది పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతాయని వెల్లడించింది. ఏప్రిల్ మూడోవారం వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మధ్యా హ్నం 12.30 గంటలకు అందజేస్తారు. ఈ స్కూళ్లలో ముందుగా మధ్యాహ్నం భోజనం అందజేసి.. ఆ తర్వాత తరగతులు కొనసాగించనున్నారు. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత..యథావిధిగా ఉదయంపూట తరగతులు నిర్వహించనున్నారని రాష్ట్ర విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థుల పరీక్షల అనంతరం వేసవి సెలవులపై ప్రకటన చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. అలాగే.. తెలంగాణలో మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో.. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు. పరీక్షలు ప్రారంభమైన తర్వాత పరీక్ష జరిగే కేంద్రాల్లో మధ్యాహ్నం తరగతులు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. తెలంగాణలో పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 30తో ప్రధాన పరీక్షలు, ఏప్రిల్ 2తో ఒకేషనల్ పరీక్షలు ముగియనున్నాయి. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 23న మ్యాథమెటిక్స్, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయలాజికల్ సైన్స్, మార్చి 30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1న ఓరియంటెల్ పేపర్-1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 2న ఓరియంటెల్ పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు.

ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించ నున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు దాదాపు 5.50 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు.




### తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 07:**
గురువారం మార్చి 07, 2024 నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు, గెజిటెడ్ భవన్, నాంపల్లిలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.శ్యామ్, కోశాధికారి ఎమ్. ఉపేందర్ రెడ్డి, టిజివో మహిళా ప్రతినిధి దీపారెడ్డి గార్లు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సామాజిక బాధ్యతతో అన్ని వర్గాల మహిళలకు ఆదర్శంగా ఉంటూ వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా టిజివో మహిళా ప్రతినిధి దీపారెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రపంచంలో సగ భాగం జనాభా స్త్రీలు అయితే ఆ మిగతా సగం జనాభా స్త్రీలు సృష్టించిన వాళ్ళు. మహిళలు వంటింటి పాత్రకే పరిమితం కాకుండా ధైర్యంగా సమన్వయంతో సమిష్టిగా ఉ ండి సమాజసేవ చేయడానికి ముందుకు రావాలి. మహిళలు అన్ని రంగాలలో ముందడుగు



కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంటుల నుండి విచ్చేసిన మహిళా గెజిటెడ్ అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళా సమస్యలపై చర్చ మరియు మహిళల హక్కులను సాధించాలంటే మహిళలు ఏ విధంగా స్పదించాలి.

వారి పురోభివృద్ధికి ప్రభుత్వ పరంగా అందుతున్న సహాయ సహకారాలపై పేరొందిన మహిళా అధికారులు మాట్లాడారు. వివిధ రకాల ఆటల పోటీలు మరియు వినోదకార్యక్రమాలు, పాటల పోటీలు, క్విజ్, అంత్యాక్షరి వివిధ కార్యక్రమాలలో మహిళా అధికారులు పాల్గొన్నారు. వారు మహిళా ఉద్యోగులు వేయాలని, మహిళలు అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ధైర్యంతో ముందుకు సాగాలని కోరారు. అదే విధంగా ఆటపాటలలో గెలుపొందిన మహిళా అధికారులకు బహుమతులు అందజేశారు.


ఈ కార్యక్రమంలో శీరిష, సుజాత, సబిత, లావణ్య, మహేశ్వరి, చంద్రిక, నూస్త్, అముల్యా, జి.అరుణ, జయశ్రీ, అలివేలు, కవిత, శివరాణి, అరుణకుమారి, వనజ, మేఘన, రజిని, రంజిత, సునితాజోషి, గాయత్రి, సావిత్రి, శివకామేశ్వరి, సునితాకుమారి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కుష్ఠ వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం..

**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 07:**
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో "కుష్ఠ వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం, ( లెప్రసి కేసు డిటెక్షన్ కాంపెయిన్ )" పై, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైసర్లు, లెప్రసి నోడల్ పర్సన్స్, డిప్యూటీ పారా మెడికల్ అధికారుల కోసం ఒకరోజు వర్కుషాప్ నిర్వహించారు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, డా. వెంకటేశ్వర్




రావు మాట్లాడుతూ, కుష్ఠ వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం మార్చి 11 నుండి మార్చి 24 వరకు జిల్లా లోని అన్ని గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో జరుగుతుందని చెప్పారు. కార్యక్రమం జరుగుతున్న రోజులలో ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి, ఇంటిలోని కుటుంబ సభ్యులందరిని లేప్రసి వ్యాధి లక్షణాలకోసం పరీక్ష చేస్తారని, అనుమానం ఉన్న వాళ్ళను వైద్యాధికారుల వద్దకు పంపిస్తారని చెప్పారు.

కుష్ఠ వ్యాధిపై ప్రజల్లో ఇంకా అపోహలు ఉన్నాయని, వాళ్లంతట వాళ్లు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం వల్ల సమాజంలో గుర్తింపులోకి రాని ఎన్నో లెప్రసి కేసులు మిగిలిపోయి, ఈ వ్యాధి తీవ్రత ఎక్కువ అవుతుందని చెప్పారు. వీలయినంత తొందరగా ఈ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్స అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి తెలియచేశారు.

అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ( లెప్రసి ) డా. అరుణ మాట్లాడుతూ, లెప్రసి వ్యాధి మైకోబాక్టీరిమ్ లెప్రే అనే బాక్టీరియా వల్ల ఒకరినుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుందని తెలిపారు. శరీరంపై గోధుమ రంగులో లేదా రాగి రంగులో స్పర్శ లేని మచ్చలు ఏర్పడతాయని తెలిపారు. వెంటనే ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్ష చేయించుకొని, ప్రభుత్వం అందించే ఉచిత మందులను వాడాలని, తద్వారా అంగ వైకల్యం రాకుండా నివారించుకోవాలని సూచించారు.

"కుష్ఠ వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం"లో ప్రతి ఒక్కరు, తమ ఇళ్ల వద్దకు వచ్చే ఆశా కార్యకర్తలకు పూర్తిగా సహకరించి, త్వరగా వ్యాధిని గుర్తించి, వ్యాధి నిర్మూలనకు అందరు తోడ్పాటు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా లోని ఉప జిల్లా వైద్య మరియు అరోగ్య అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, లెప్రసి నోడల్ పర్సన్స్, సూపర్ వైసర్స్ మరియు డిప్యూటీ పారా మెడికల్ అధికారులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ మండల బిజెపి నూతన అధ్యక్షులుగా చినుకని మల్లేశం యాదవ్

**చౌటుప్పల్ రూరల్ వెలుతురు మార్చి 07:**
చౌటుప్పల్ మండల బిజెపి మండల అధ్యక్షునిగా పంతంగి గ్రామనికి చెందిన చినుకని మల్లేశం యాదవ్ గారిని బుధ వారం సాయంత్రం బిజెపి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు ప్రకటించడం జరిగింది. ఈ సందర్బంగా నూతనంగా ఎంపికైన చినుకని మల్లేశం యాదవ్ మాట్లాడుతా నన్ను అధ్యక్షులుగా నియమించిన బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారికి, తన ఎంపికకు సహకరించిన బిజెపి రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, మండలంలోని బిజెపి పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు, అయన ఎంపిక పట్ల చౌటుప్పల్ మండల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేసారు.





తుళ్ళ వసంత నర్సింహా గౌడ్ - తుర్కయంజాల్ మున్సిపాలిటి, బిజెపి అధ్యక్షులు
రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళ మోర్చ ఉప అధ్యక్షురాలు



# సంపాదకీయం..

## మహిళాభ్యుదయం మన సంకల్పం కావాలి !

ఏటా మహిళా సదస్సుల..మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. మహిళలను గౌరవిస్తున్న మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. జిఎస్టీ రాబుడులను ఎలా పెంచాలన్న ఆలోచన తప్ప ఇలాంటి విషయాల్లో చిత్తశుద్ధి లేదు. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. మహిళా బిల్లుకు సంబంధించి బిల్లు పాస్ యినా అది అప్పుడే అందుబాటులోకి రాలేదు. దానికి మరో ఐదేళ్లు వేచిచూడాల్సి రాక తప్పదు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందాలనన్న బిజెపి ఎత్తుగడ తప్ప వారికి మేలు చేయాలన్న పట్టుదల, చిత్తశుద్ది మోడీలో లేకుండా పోయింది. ఈ ఎన్నికల్లోనే వారికి రిజర్వేషన్లు అమలయివుంటే బాగుండేది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుం టున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. బేటీపడావో.. బేటీ బచావో ఓ నినాదంగా మారింది. కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉండేది. కానీ అలా జరగలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే రేప్ చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. అందుకే చట్టసభల్లో వారికి గౌరవం ఇచ్చేలా రిజర్వేషన్ బిల్లును తక్షణం అమలుచేసివుంటే బాగుండేది. పరిస్థితులపై మనమంతా మహిళల హక్కులపై చర్చించాలి. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా.. సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వమే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందనడంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగదొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు.వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యాకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో ..బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి.మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది.

## సాగునీటి కోసం అన్నదాతల ఆందోళన

వేసవి కాలం మొదలు అయ్యిందో లేదో.. అప్పుడే నీటికటకటలు మొదలయ్యాయి. ఇంతకాలం సమస్యలను బయటకు రాకుండా దాచారు. మిషన్ కాకతీయతో చెరువులు ఉబికి వస్తున్నాయని బుకాయించారు. ఎండాకాలంలోనూ మత్తళ్లు దుముకుతున్నాయని ప్రచారం చేసుకున్నారు. మరి ఈ మూడు నెల్లలోనే పాతాల గంగ అదృశ్యమయ్యిందా అన్న రీతిలో నీటి సమస్యలు తన్నుకు వస్తున్నాయి. ఈ క్రమంలో అన్నదాతలకు అవస్థలు మొదలయ్యాయి. వ్యవసాయానికి అవసరమయ్యే సాగు నీటికి ఇప్పటినుండే ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా తమను మాత్రం గుర్తించడం లేదని తమ సమస్యలను తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పంటలు పంచడించలేమని అన్నదాత అందోళన చెందుతున్నరు. ఉమ్మడి మెదక్ జిల్లా అంటేనే వ్యవసాయ అధారిత జిల్లా ఎక్కడ పండించే పంటలు దేశం మొత్తం ఎగుమతి చేస్తారు. దేశానికే ధాన్య బండగరంలా ఉన్న జిల్లా ప్రస్తుతం నీటి వనరులు లేక



వ్యవసాయ సాగుకు అంతరాయం ఏర్పడింది. గత ప్రభుత్వం లక్ష ఎకరాలకు నీటిని అందించే ఉద్దేశ్యంతో ప్రాజెక్టు నిర్మించినా అవి చివరి దశకు చేరకపోవడంతో తిరిగి సాగునీటిని ఆటంకం ఏర్పడే పరిస్థితి నెలకొంది.

కనీసం ఈ ప్రభుత్వం అయినా ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతున్నారు. గగతంలో తాము ఆందోళన చేసినా పట్టించు కోలేదని, సరికాదా అణచివేసారని ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డు ఎక్కారు. దుబ్బాక మండలం మల్లాయి పల్లి రైతులు పొలాల వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ నుండి వచ్చే కెనాల్ 50 మీటర్లు పూర్తి చేసి ఉంటే వందల ఎకరాల వరి పంట సాగు అయ్యేదని పూర్తిగా పంటలు ఎండిపోయాయని నిరసన చేస్తూన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా పంట పొలాల వద్ద రైతుల ఆందోళన బాటపట్టారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం ఎల్లాయిపల్లి రైతులు వ్యవసాయానికి సాగునీరు ఇవ్వాలంటూ ధర్నా చేస్తున్నారు. రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌లను అసంపూర్తిగా చేపట్టడం, వాటిలో నీటిని నింపకపోవడంతో రైతులకు నష్టం చేకూరుతోంది.

# మహిళలకు ఉచిత విద్యను అందించాలి

**యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా,**
**యత్రైతాస్తున పూజ్యంతే సర్వాస్తత్రాఫలాః క్రియాః...**

ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దైవత్వం వికసిస్తుంది.. ఎక్కడ స్త్రీలు అగౌరానికి గురవుతారో అక్కడ చేపట్టే అన్ని కార్యాలు నిష్ఫలమవుతాయని మన దేశం ప్రపంచానికి బోధించింది.

20వ శతాబ్దపు చివరి వరకు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, కుల మత జాతి సంస్కృతిక ఆర్థిక రాజకీయ అనే తేడాలతో సంబంధం లేకుండా మహిళలు సాధించిన విజయాలు గుర్తుచేసుకొని, రాబోయే తరాల కోసం భవిష్యత్తులో చేపట్టబోయే కార్యకలాపాలను మరియు సాధించాల్సిన లక్ష్యాలను చర్చించుకోవడానికి ఇలాంటి ఒక సందర్భం తప్పనిసరి అవసరం అనే సుదీర్ఘ ఉద్యమం నుంచి పుట్టిన ఆలోచనే ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. మహిళా దినోత్సవాన్ని మొదటిసారిగా 1911 లో జర్మనీకి చెందిన క్లారా జెట్కిన్ నిర్వహించారు. ఈ దినోత్సవం యొక్క మూలాలు యూరప్ మరియు ఉత్తర అమెరికా ఖండాల కార్మిక ఉద్యమంలో ఉన్నాయి. 1975లో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు మొదటిసారి మహిళా దినోత్సవాన్ని జరిపించి 1977లో మహిళల హక్కులకై తీర్మానం చేశాయి.. ప్రపంచవ్యాప్తంగా స్త్రీలు రాజకీయ ఆర్థిక క్రీడా సాంస్కృతిక ఇలా అన్నీ రంగాల్లో దూసుకుపోతున్నప్పటికీ అగ్రదేశాలు పేద దేశాలు అనే తేడా లేకుండా ఇప్పటికీ స్త్రీలు అనేక సమస్యలు ఎదుర్కొంటునే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా లింగ అంతరాలను తొలగించడానికి ఇంకా 250 సంవత్సరాలు పడుతుందనే ఒక అంచనా దీనికి నిదర్శనం..

ప్రపంచంలో ఏ మూలన ఏ ఘోరాలు జరిగిన ఏ సంక్షోభం వాటిల్లిన ప్రధానంగా ప్రభావితమయ్యేది మహిళలే అది ఉక్రెయిన్ యుద్ధం అయినా ఇజ్రాయిల్ వివాదం అయినా పాకిస్తాన్లో పేలుళ్లు అయినా ..

ఐక్యరాజ్యసమితి ఒక రిపోర్ట్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 20 శాతం మంది మహిళలు 18 సంవత్సరాలు నిండకుండానే బాల్యవివాహాలకి బలి అవుతున్నారు. 60 శాతం మంది మహిళలు అసంఘటిత రంగంలో అర కొర జీతాలతో పనిచేస్తూ కనీస అవసరాలు తీర్చుకోలేని పేదరికంలో మగ్గిపోతున్నారు. ఇక ప్రపంచ దేశాల చట్టసభలలో కేవలం 24 శాతం మంది మాత్రమే మహిళలు ఉండగా అందులో 30 సంవత్సరాల లోపు గల యువతులు కేవలం ఒక్క శాతం.. అంతేగాక ప్రపంచవ్యాప్తంగా ప్రతి నలుగురు స్త్రీలలో ఒకరు లైంగికంగా గాని మానసికంగా గాని హింసను ఎదుర్కొవడం మన నాగరిక సమాజానికి మాయని మచ్చ..

ఇక మన భారతదేశంలో వేద కాలం నుండి పితృస్వామ్యసమాజ ఆధిక్యత ఉన్నప్పటికీ మహిళలు విద్యావంతులు.. రామాయణ మహాభారత కాలంలో ఎందరో ఆదర్శమైన మహిళ మూర్తుల చరిత్ర మనకు తెలిసిందే..వేద నాగరికతలో సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న స్త్రీల పరిస్థితి మధ్యయుగ కాలం నాటికి దిగజారింది. పరదా వ్యవస్థ, సతి సహగమనం, బాల్యవివాహాల రూపంలో స్త్రీ జాతి నలిగిపోయింది. ఆధునిక యుగంలో భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనంలో భాగంగా రాజా రామ్మోహన్ రాయ్,ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, మహాత్మా గాంధీ, అంబేద్కర్, కందుకూరి వీరేశలింగం పంతులు లాంటి ఆదర్శమూర్తులు మహిళా సాధికారతకై పోరాడారు..కాలక్రమేనా బాల్యవివాహాలు సతీసహగమనం లాంటి దురాచారాలు నిషేధించబడి రాజ్యాంగం ద్వారా మహిళల కోసం ఎన్నో హక్కులు కల్పించబడ్డాయి. స్వతంత్ర సమరం నుండి మొదలుకొని నేటి వరకు ఎందరో మహిళలు భారతదేశ సర్వతోముఖాభివృద్ధికై పురుషులతో సమానంగా పోరాడారు .రాజకీయ ఆర్థిక సామాజిక కళా క్రీడా సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో తమ ప్రతిభను నిరూపించు కున్నారు. సరోజినీ నాయుడు ఇందిరాగాంధీ,హేమలత లవణం, కల్పనా చావ్లా, పి.టి.ఉష లాంటివారు ఆయా రంగాల్లో వెలుగొంది సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేశారు. స్వతంత్ర అనంతరం భారత రాజ్యాంగం మహిళల కోసం ఆర్టికల్ 15, 16, 23, 39 ,42 మరియు 51A ద్వారా ప్రత్యేక అవకాశాలు అందించింది .ఇంకా భారత ప్రభుత్వం మహిళలకు కోసం వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, బేటి బచావో బేటి పడావో, పిఎం మాతృ వందన




యోజన, జాతీయ క్రీచి పథకం లాంటి పథకాల ద్వారా మహిళ సంక్షేమ కార్యక్రమాలు,వరకట్న నిషేధ ,గృహహింస నిషేధం,నిర్భయ ,ట్రిపుల్ తలాక్ లాంటి ఎన్నో చట్టాలు ,విమెన్ హెల్ప్ లైన్ నెంబర్స్, ఫోన్లలో పానిక్ బటన్స్, మహిళా పోలీస్ వాలంటీర్లు,షీ టీమ్స్ లాంటి ఎన్నో కార్యక్రమాలు మహిళల సంరక్షణకు చేస్తున్నప్పటికీ ఆధునిక సమాజంలో మహిళలపై జరుగుతున్న హింస ఏమాత్రం తగ్గడం లేదు.

కేవలం ప్రాథమిక విద్య అందించి వివాహం చేయడం మాత్రమే తమ బాధ్యతగా భావించే కొంతమంది తల్లిదండ్రుల కారణంగా ఎంతోమంది మహిళలు వారి భవిష్యత్తును, ఆరోగ్యాన్ని నాశనం చేసుకుని చిన్న వయసులోనే సంసార సాగరాలు ఈదుతున్నారు. జాతీయ సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 23 శాతం మంది మహిళలకు చట్టబద్ధమైన వయసు కంటే ముందే వివాహాలు జరుగుతున్నాయి.

ప్రపంచ గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ ప్రకారం భారతదేశ ర్యాంక్ 146 దేశాలకుగాను ప్రస్తుతం 127 వ స్థానం లో ఉంది. ఇంకొక 30 సంవత్సరాల్లో ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా భారత్ వెలుగొందాలంటే మహిళలకు అన్ని రంగాల్లో సరైన ప్రాధాన్యత కల్పించి ఎటువంటి వివక్షకు తావులేని సమాజాన్ని నిర్మించాలి. దానికోసం భారతదేశం ఇప్పుడు ఉన్న చట్టాలు కఠినంగా అమలు చేయడంతో పాటు ఎన్నో నూతన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది.. అసంఘటిత రంగంలో మహిళల సంక్షేమం ,లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న సేవా రంగాల్లో మహిళ భాగ్యస్వామ్యాన్ని మెరుగుపరచడం ,మహిళలచే ప్రారంభించబడిన స్టార్టప్లకు పన్ను ప్రోత్సాహకాలు ,సాంప్రదాయక టెక్నాలజీ రంగాల్లో మహిళలకు శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళలకి ఆర్థిక భరోసా కల్పించాలి. గ్రామీణ పట్టణ మహిళలకు స్వచ్ఛమైన తాగునీరు, గృహ నిర్మాణం మరుగుదొడ్ల నిర్మించడం ద్వారా వారి ఆత్మాభిమానాన్ని కాపాడుతూ క్షేత్రస్థాయిలో స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి ఉపాధి మెరుగుపరిచి సమాజంలో వారి స్థాయిని పెంచాలి.

ప్రభుత్వాలు గ్రామీణ పట్టణ పేద ధనిక కుటుంబాల తేడా లేకుండా మహిళలకు ఉచిత విద్యను అందించాలి. విద్య ద్వారా మాత్రమే మేధస్సు లభిస్తుంది.ఆ మేధస్సు వారి భవిష్యత్తును నిర్ణయిస్తుంది.మహిళలు ఏం చదవాలి ఎవరిని పెళ్లి చేసుకోవాలి ఎక్కడ పని చేయాలి ఎలాంటి బట్టలు వేసుకోవాలి లాంటి ఆంక్షలతో సమాజం వారి స్వేచ్ఛను హరించరాదు.. స్త్రీ సర్వతోముఖాభివృద్ధి ప్రతి మానవుడు వారి వ్యక్తిగత బాధ్యతగా భావించాలి. ఒక సమాజం యొక్క అభివృద్ధి ఆ సమాజంలో స్త్రీలకు లభించే గౌరవాన్ని బట్టి ఉంటుంది అన్న అంబేద్కర్ మాటలే ఆదర్శంగా ముఖ్యంగా గ్రామీణ సమాజంలో సమూలమైన మార్పు రావాల్సిన అవసరం ఉంది.

ప్రాథమిక విద్యా దశ నుండే విద్యార్థులలో సత్ప్రవర్తన వ్యక్తిగత బాధ్యత అలవర్చేలా తీర్చిదిద్దితే భవిష్యత్తులో మహిళలపై ఎలాంటి హింస వివక్షలకు తావులేని సమాజాన్ని నిర్మించడం కష్టం కాదు. దీనికోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

శారీరకంగా చూస్తే మగవారు ఆడవారి కంటే శక్తివంతులు కావచ్చు కానీ మానసికంగా చూస్తే స్త్రీలు పురుషుల కంటే ఎన్నో రెట్లు ఎక్కువ శక్తిమంతులు అని గాంధీజీ అన్నారు. వారికి కొన్ని అవకాశాలు ఇస్తే పాఠశాల ఫలితాల నుండి రోదసి మిషన్ల వరకు వారి విజయాలను మనం చూస్తూనే ఉన్నాం.. మహిళా సాధికారత కేవలం ఒక లక్ష్యం కాదు ప్రపంచానికి అత్యవసరం అని అందరూ గుర్తించినప్పుడే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుంది....

- వోడ్నాల ఉదయ్ ప్రకాష్
సామజిక వేత్త,
కరీంనగర్



# మహిళల రక్షణలో ముందున్న షీటీమ్స్

తెలంగాణలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశాక మంచి ఫలితాలు వస్తున్నాయి. మహిళలకు అండగా అవి బాగా పనిచేస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలతో చైతన్యం చేపట్టారు. ఇకపోతే షీ టీమ్స్ ఏర్పాటు చేసినప్పుడు దీనిని బలోపేతం చేసి మహిళలకు అండగా నిలవడంలో స్వాతి లక్రా కృషి ప్రశంసనీయం. సిటీ పోలీస్ తరపున షీటీమ్స్ బాగా పనిచేయడంతో అనేక రాష్ట్రాల్లో దీనిని విస్తరించారు. ఇదో రకంగా తెలంగాణ షీ టీమ్స్‌కు దక్కిన గౌరవంగా చూడాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు. షీటీమ్స్ ఏర్పడినందున వారి పాత్రను,కృషిని అభినందించాల్సిందే. ఎన్నో క్లిష్లమైన సమస్యలను, కేసులను పరిష్కరించడంతో పాటు..మహిళలకు తామున్నామన్న భరోసా ఇవ్వడంలో షీ టీమ్స్ విజయం సాధించాయి. డయల్ 100, మహిళా భద్రత, షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించారు. ఉమెన్ సేఫ్టీ విషయంలో అనేక చర్యలు తీసుకున్నారు. మహిళలను వేధించిన లేదా రేప్ కేసుల్లో నిందితులకు శిక్ష ఖరారు చేయించడంలో షీటీమ్స్ కీలక భూమిక పోషించాయి. యువతులు, మహిళలు ఇక నగరంలో నిర్భయంగా ఉండొచ్చన్న భరోసా దక్కడంలో ఈ టీమ్స్ బాగ కృషి చేస్తున్నాయి. వారికి అండగా, రక్షణగా 'షి' బృందాలను ఏర్పాటు చేసి వారి భద్రతకు తెలంగాణ ప్రభుత్వం ముందడుగేసింది. స్వాతిలక్రా ఆధ్వర్యంలో పనిచేసే

ఈ బృందాల్లో అందరూ మహిళా పోలీసులే ఉంటారు. ఒక్కో బృందంలో ఐదుగురు మహిళా పోలీసులు ఉంటారు. వీరంతా సాధారణ డ్రెస్‌లోనే ఉంటారు. బస్టాపులు, రైల్వేస్టేషన్లు, ఆటోస్టాండ్ల వద్ద, కళాశాలల వద్ద నిఘా వేస్తారు. మహిళలను వేధింపులకు గురి చేసిన వారిని తక్షణమే అదుపులోకి తీసుకుంటారు. ఆపదలో ఉన్నప్పుడు వెంటనే 100కు ఫోన్ చేస్తే తక్షణ సాయం అందిస్తామని స్వాతిలక్రా మహిళలకు సూచించారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతూ షి బృందాలకు పట్టుబడిన వారు జాగ్రత్తగా ఉండకపోతే వారిపై క్రైమ్‌షీట్ తెరుస్తారు. ఆ వివరాలు అన్ని పోలీస్‌స్టేషన్లలో అందుబాటులో ఉండేలా సెంట్రల్ డేటాలో పొందుపరుస్తారు.

ఈవ్‌టీజర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తారు. చట్ట ప్రకారం శిక్షించడమే కాకుండా, మళ్లీ పట్టుబడితే నిర్భయ కేసును నమోదు చేస్తారు. ఈవ్‌టీజర్లపై నిర్భయంగా ఫిర్యాదు చేయొచ్చని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. మొత్తంగా గతంతో పోలిస్తే షీ టీమ్స్ ఏర్పడ్డ తరవాత



అనేక విజయాలు సాధించారు. అన్నింటికి మించి మహిళలకు భరోసా దక్కింది. అందుకే ఆడవాళ్ల జోలికొస్తే తాట వొలుస్తామంటున్నాయి తెలంగాణ షీ టీమ్స్. మహిళలపై దాడులు, వేధింపులు, ఆడపిల్లల పట్ల ఆకతాయిల చేష్టలకు చెక్ పెట్టేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్స్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తోంది. నమోదైన కేసులే ఇందుకు ఉదాహరణ. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం వారి రక్షణ కోసం షీ టీమ్స్‌ని 2018లో ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆడవాళ్లపై వేధింపులకు పాల్పడే వారిని ఊపేక్షించకుండా వారిపై కేసులు నమోదు చేస్తోంది ఈ మహిళ రక్షణ వ్యవస్థ.

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 331 టీమ్స్ పనిచేస్తున్నాయి. షీ టీమ్స్ స్టార్ట్ అయిన కొత్తలో దాదాపు 5వేలకు పైగా కేసులు వచ్చేవి..కానీ రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో వీటి సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చింది. గతంలో మైనర్లు క్రైమ్‌లో ఇన్వాల్వ్ అయ్యేవారు. షీ టీమ్స్ ఇలాంటి కేసుల్లో పేరెంట్స్‌కి కౌన్సిలింగ్ ఇవ్వడంతో సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చిందే తడవు... ఆకతాయిలు, పోకిరీలను అరెస్ట్ చేసింది షీ టీమ్స్ వ్యవస్థ. ఇందులో ఎక్కువగా 25 సంవత్సరాల వయస్సున్న యువకులు మాత్రమే ఇలాంటి పనులు చేస్తున్నట్లుగా తెలంగాణ విమెన్స్ సేఫ్టీ వింగ్ ప్రకటించింది. ఎవరైనా వేధిస్తే గతంలో పోలీస్ కంప్లైంట్ ఇవ్వడానికి మహిళలు ముందుకొచ్చే వాళ్లు కాదని,కాని ఆన్‌లైన్‌లో, వెబ్ సైట్ ద్వారా అవగాహన కల్పించడంతో ఫిర్యాదులు చేయడానికి ధైర్యంగా ముందు కొస్తున్నారు. ఇప్పుడు ఎక్కువగా సైబర్ క్రైమ్ ఫ్రాడ్ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే మా వాట్సాప్ నెంబర్‌కి మెసేజ్ చేయండి... ఇప్పుడు మహిళలకు అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్

# సద్వినియోగం చేసుకోండి

**బండారి మీనాక్షి గౌడ్ కార్యదర్శి బిజెపి మహిళా మోర్చా సంగారెడ్డి జిల్లా**

**సంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 07:**
ప్రభుత్వ ఉద్యోగులు తప్ప.
కూలీలతో పాటు అందరు అర్హులే.
తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి.
ఏడాదికి రూ 22 మాత్రమే.
5 సం.రాలు ఒకేసారి చెల్లించాలి, కేవలం 110/-రూ.. మాత్రమే.
అవగాహన పెంచుకుందాం.
అందరికీ చేరేలా చేయండి.
1)18 నుండి 55 years ఉన్న స్త్రీ,పురుషులు అర్హులు.
2) ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన, ఇతరులైన ఇందులో చేరవచ్చు.
3) రేషన్ కార్డు,ఆధార్ కార్డు,జిరాక్స్ జత చేయాలి.
4) బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి.


**ప్రయోజనాలు:**

5) పాలసీదారు సహజ మరణం పొందితే రూ. 1,30,000/-రులు ఇన్సూరెన్స్
6). అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల రూ. 6,00000/-
7) ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000/-రూ.,
8) ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000/-రూ.,చొప్పున వచ్చే అవకాశం ఉంది.
9) 1 year పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు,అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది.

ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ.చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు.అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ., అన్నమాట వెంటనే మీరు,మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులందరిని చేర్పించండి.
ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి.
కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని (లేబర్ ఆఫీసర్) ఎంపీడీఓ /తహసీల్దార్ గార్లను సంప్రదించండి.
చివరగా ఒక్క మాట



ఈ పథకంలోకి చాలా మంది.....కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు.
అది కానే కాదు.తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే...
మీ అందరికీ విన్నపము జోక్స్,కార్టూన్లు పంపే బదులు ఈ మెస్సేజ్ పంపితే జనం అందరూ తెలుసుకుంటారు.
మీకు ఎన్ని గ్రూప్స్ ఉన్నాయె వాటన్నిటికీ సెండ్ చేయండి (or)ఈ మెస్సేజ్ ని కనీసం 3 గ్రూప్స్ కు పంపించండి.
ఎందుకంటే చాలా మంది అనారోగ్యంతో బాధపడు తున్నారు.
50 నుండి 60 స0 లోపు చనిపోతున్నారు.



## రంజాన్ మాసం ఉపవాస దీక్షల క్యాలెండర్‌ను

# ఆవిష్కరించిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు వెలుతురు మార్చి 07:**
ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో రంజాన్ మాసం ఉపవాస దీక్షల క్యాలెండర్‌ను పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు ఆవిష్కరించి ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ప్రతి అడుగూ ప్రజల కోసమే..

## సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెడతా..

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..

**శేర్లింగంపల్లి వెలుతురు:**
తాను వేసే ప్రతి అడుగు ప్రజల కోసమేనని ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళతానని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, మొగులమ్మ కాలనీలో ఆయన పర్యటించారు.

ఈ సందర్భంగా స్థానికులు బస్తీలో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌళిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆయా కాలనీలలో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు, శశిధర్, రవి, రెహమాన్, లింగం, రఫీ, శివ, రాజా, బాలు మహిళా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.




తుళ్ళ వసంత నర్సింహా గౌడ్ - తుర్కయంజాల్ మున్సిపాలిటి, బిజెపి అధ్యక్షులు
రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళ మోర్చ ఉప అధ్యక్షురాలు



## నూతన కార్పొరేషన్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపిన సత్యం శ్రీరంగం..

**కూకట్‌పల్లి, వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి భాద్యతలు స్వీకరించిన ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి భాద్యతలు స్వీకరించిన దీపక్ జాన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసంబంధాల అధికారి (పీఆర్వో)గా సీనియర్ జర్నలిస్ట్ వి.శ్రీనివాసరావు నియమితులైన సందర్భంగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు వారిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత..


**ఆల్విన్ కాలనీ, వెలుతురు:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ జిల్లా గణేష్ నేత శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయంగా మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం, సాధికారత,సామాజిక మార్పుపై అవగాహన తోపాటు వీటి సాధనకోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకునే రోజు మహిళా దినోత్సవం. ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ సంస్థలు, పలు సామాజిక సంస్థలు వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో మహిళలు పురోగతి సాదించినప్పటికి ఇంకా రాజకీయంగ రానించాల్సిన ఆవశ్యకత ఉంది మహిళలు సాధించిన విజయాలను గుర్తించి, వారిని గౌరవించుకోవడం మన అందరి కర్తవ్యం అని వారు అన్నారు.



## గృహ జ్యోతి పథకంపై హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

**- విద్యకల్పన ఏకాంత్ గౌడ్**

**శేర్లింగంపల్లి వెలుతురు:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో నియోజకవర్గం నాయకురాలు విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ ఆరు గ్యారంటీ లలోని గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత



విద్యుత్ ను పొందుతున్న మహిళలను కలసి కాంగ్రెస్ పథకాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సినియర్ నాయకులు ముకయ్య, బొట్టు శ్రీను, వినోద్, షాలిని, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన వారిని అభినందించిన సీపీఎం పార్టీ నాయకులు...

**కూకట్‌పల్లి, వెలుతురు:** కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలనగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం జరిగాయి. ఈ అసోసియేషన్ ఎన్నికల్లో సిహెచ్ గిరి సాగర్ ప్యానెల్ విజయం హర్షించదగ్గ విషయమని మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే ప్యానెల్ లో ముగ్గురు విజయం సాధించడం మార్పుకు కారణమని అన్నారు. ఇందిరానగర్ బస్తీలో పేద ప్రజలకు కార్మికులకు చేదోడు



వాదోడుగా నిలవాలని బస్తి అభివృద్ధిలో నడవాలని అభివృద్ధి పథంలో నడవడం కోసం ఎర్రజెండా ఎప్పటికైనా పేదల పక్షాన నిలబడుతుందని అన్నారు. 40 సంవత్సరాలుగా నివాసముంటున్న పేద ప్రజలకు అండగా నిలబడాలని నూతన కమిటీని కోరారు. అధ్యక్షునిగా సిహెచ్. గిరిసాగర్ కార్యదర్శిగా ఎం. అర్జున్ కోశాధికారిగా బి.రాజులు విజయం సాధించారు. అనంతరం వారిని సిపిఎం పార్టీ నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.సతీష్ కుమార్, ధర్మారావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృధి చెందాలి

**శంకర్‌పల్లి మార్చి 08 (వెలుతురు):**
మహిళలు అన్ని రంగాలలో అభివృధి చెందాలి అని శంకర్ పల్లి పట్టణానికి చెందిన కావలి శిరీష అన్నారు. ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు విద్యలో రాణించాలి అని, ఎన్ని అడ్డంకులు వచ్చినా చదువుకి దూరం కావద్దు అని చదువు ఒక్కటే మహిళను తమ హక్కులను కాపాడుకునేలా చేస్తుంది అని అన్నారు. విద్యలో రాణించడం వల్ల ఆర్థికంగా కూడా బలపడతారని అన్నారు.



# కాంగ్రెస్‌తోనే మహిళలకు సముచిత స్థానం..

### పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి...బండి రమేష్...


**కూకట్‌పల్లి, వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీతోనే మహిళలకు సముచిత స్థానం ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం బాలనగర్‌లోని పార్టీ కార్యాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వనజ, సుమారు వందమంది మహిళతో బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళా నాయకురాళ్లకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయడానికి, ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై ముందుకు వస్తున్న నేతలకు నాయకులకు కార్యకర్తలకు స్వాగతం పలుకుతున్నాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు తోపాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు విశేష స్పందన రావడంపై హర్షం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కొంతమంది అధికార దాహంతో దోచుకుతిన్నది కాకుండా కేవలం మూడు నెలలు కూడా గడవకముందే కాంగ్రెస్ పార్టీ నీ అప్రతిష్టపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు బిఆర్ఎస్ పార్టీని వారు చెప్పే మాటలకు ప్రజలు వినే పరిస్థితులలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుష్ప రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ బీ బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, సాధు ప్రతాప్ రెడ్డి, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, స్వరూప, మేకల, మైఖేల్, దేవ సహాయం, సంజీవరావు, ఫణింద్ర, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.



# మంగళ గౌరీ సమేత సిద్దేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా పడిపూజ ఇరుముడి కార్యక్రమం

**జహీరాబాద్, మార్చి, 07 వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం పురపాలక సంఘం పరిధిలోని 65 జాతీయ రహదారి పక్కన ఉన్న మంగళ గౌరీ సమేత సిద్ధేశ్వర ఆలయంలో గురువారం పురస్కరించుకుని గురుస్వామి సురేందర్ రెడ్డి శీను అలియాస్ (డాన్ శివ) ఆధ్వరంలో శివ స్వాముల పనెండు మెట్ల మహా పడి పూజ్యా కార్యక్రమం అంగరంగ వైభంగా నిర్వహించారు. శివ స్వాములు భక్తి శ్రద్ధలతో మహా పడి పుజ్యా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సిద్దేశ్వర ఆలయ పూజారి సంగమేశ్వర స్వామి రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించి, అనంతరం శివ స్వాములు పన్నెండు మెట్ల పూజ్య కార్యక్రమం నిర్వహించి భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ్య కార్యక్రమానికి శివ స్వాములు సదాశివపేట, జహీరాబాద్, పట్టణ పరిసర ప్రాంతాల కాలనీవాసులు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని భక్తితో భజన కార్యక్రమాలు నిర్వహించారు.

శివ స్వాముల పడి పూజ్య ఇరుముడి కార్యక్రమం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు శివ స్వాముల భజనలో నిమగ్నమయ్యారు. ఆలయంలో శివనామ స్మరణతో మారు మోగింది. పూజ కార్యక్రమం అనంతరం శివ స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి మోహన్ రెడ్డి, ఆలయ పూజారి సంగమేశ్వర స్వామి సురేందర్ రెడ్డి గురుశివ శ్రీను అలియాస్ డాన్ గురు శివ,రవీందర్ రెడ్డి,శేఖర్ శివ, టీలు శివ, గోగులూరు శివకుమార్, పోట్పలి సంగమేశ్వర్, రాము, మహేష్ స్వామి శివ, విజయ్ కుమార్ సెక్రెటరీ, మాత శివ, కోరే మహేష్, ప్రభశివ, శ్రీనివాస్ చారి, శివ,శేఖర్ శివ, బండి వెంకట్ శివ, పరిసర ప్రాంతాల శివ స్వాములు మహిళలు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ఎల్ బి నగర్ ఎంఎల్ఎ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్ వెలుతురు మార్చి 07:**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎల్ బి నగర్ ఎంఎల్ఎ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం శాతవాహన నగర్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని నిర్వహించిన "మహిళా చైతన్యం" మేళాలో కాలనీలోని మహిళలు వారి వైవిధ్య భరితమైన బిజినెస్ యాక్టివిటీ స్టాల్లో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన అన్ని స్టాల్స్ తిరిగి మహిళలను అభినందించారు. మహిళలు కల్చరల్ ప్రోగ్రామ్స్లో కూడా ఉత్సహంగా పాల్గొనడం జరిగింది. శాతవాహన నగర్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం కాలనీలో మంచి ఆదరణ పొందింది. సంక్షేమ సంఘం సభ్యులు అందరు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు. కాలనీ మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రెసిడెంట్ ఉమా, సెక్రెటరీ నాగలత, నాయకులు యోగా టీచర్ విజయ పాల్గొని యోగాతో ఉపయోగాలను వివరించారు.









## కిష్టాపూర్‌లో ఇసుక అక్రమ

# రవాణాపై పిర్యాదు

### ఉనికిని కోల్పోతున్న వ్యవసాయ సాగు సేద్యం భూములు

### కిష్టాపూర్ నుండి యావాపూర్ వరకు హల్దివాగు పరివాహకం ఛిద్రం

**తూప్రాన్, వెలుతురు మార్చి, 07:**
తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామ శివారులోని హల్ది వాగు పరివాహక ప్రాంతం మొత్తం ఛిద్రం చేసి భారీ మొత్తం లో ఇసుక మాఫియా గ్యాంగ్ ఇష్టా రాజ్యంగా అవతరించింది. ప్రాంతంలోనీ సర్వే నంబర్ 211/ఇ /1 లో అక్రమంగా జేసిబి యంత్రాలతో అక్రమంగా ఇసుక తరలించడమే గాకుండా కిష్టాపూర్ పోచయ్య కు చెందిన ప్రక్క సర్వే నంబర్ 211/ఇ/1 పట్టా భూమి లో పై పొర మట్టి నీ తొలగించి మట్టి డంప్ ఏర్పాటు చేయడంతో పంట పొలాలు సాగుకు నోచుకోవడం లేదని భాదితులు లభోందిభో మంటు అటు రెవెన్యూ అధికారులకు, ఇటు పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు అందిన వెంటనే స్థానిక తహశీల్దార్ విజయ లక్ష్మి సర్వేయర్ తో పాటు రెవెన్యూ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించి విచారణ జరిపి నట్లు తెలిపారు. అలాగే పోలీసులు సైతం భాదితులు ఇచ్చిన పిర్యాదు పై సమగ్ర విచారణ జరిపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జీ శివానందం తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సిబ్బంది మరోసారి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని భాదితులు కోరుతున్నారు.

# సనత్ నగర్‌లో ప్రపంచ మహిళా దినోత్సవ సంబురాలు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 07:**
తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో 7-3-2024 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే వేడుకలను పురస్కరించు కొని టీఎస్ పీసిబి అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళా ఉద్యోగినిలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా



పాల్గొన్న చీఫ్ ఇంజనీర్ రఘు కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి మూల స్థంభాలైన మహిళలలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మహిళల పట్ల సమాజ ఆలోచనలలో, ప్రవర్తనలో విప్లవాత్మక మార్పు రావాలని అన్నారు. జీవితంలో ప్రతి అంశంలో ఆత్మవిశ్వాసం కలిగి ఉండి స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునేలా ఎదగాలని అకాంక్షించారు.

టెక్నికల్, సైంటిఫిక్, అడ్మినిస్ట్రేటివ్, అకౌంట్స్, హౌస్ కీపింగ్ తదితర విభాగాలకు సంబందించిన రెగ్యులర్ సిబ్బంది తో బాటు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగినిలు అధిక సంఖ్యలో పాల్గొని ఉల్లాసంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పీసీబీ అధికారులైన ప్రసన్న రాణి, సుజనశ్రీ, అరుణ, పార్వతి మరియు స్వప్న నిర్వహించారు.



**హైదరాబాద్ వెలుతురు మార్చి 07:**
గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ వై జంక్షన్ వద్ద ఉన్న ఎస్బిఐ పక్కన డ్రైనేజ్ పొంగి ఆ నీళ్లు మొత్తం రోడ్డుపైకి రావడం జరిగింది. ఇది గమనించి హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ వెంటనే స్వేరాజ్ వాళ్ళని పిలిపిచ్చి బండి బండి తెప్పిచ్చి ఆ సమస్యని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు.

## పదవ తరగతి విద్యార్థులకు

# పరీక్ష ప్యాడ్లు పంపిణీ...

**మేడిపల్లి, వెలుతురు:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్ఆర్ (సాయి రామ్) ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శంషాబాద్ సాయిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షలకు అవసరమైన పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పరీక్షలు రాయడానికి తన వంతు సహాయంగా ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు



అందిస్తున్నారు. ఈ సందర్భంగా సాయిరాం రెడ్డి మాట్లాడుతూ.. ఇష్టంతో చదివి ఉన్నత స్థానంలో నిలవాలని అప్పుడే సమాజంలో తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు. చదువుతోనే ఎదైనా సాదించగలరని అన్నారు. ఎస్ఆర్ ఫౌండేషన్ పేద విద్యార్థులకు, పేద ప్రజలకు ఎల్లప్పుడూ సహాయం చేయడానికి ముందు వరుసలో ఉంటుందని తెలిపారు.. ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృదం ఎస్ఆర్ ఫౌండేషన్ వారికి దన్యవాదాలు తెలిపారు.





# మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...

## పట్నం సునీత మహేందర్ రెడ్డి, వి. జగదీశ్వర్ గౌడ్

**శేర్లింగంపల్లి వెలుతురు:** మహిళల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తూ వారికోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు, వికారాబాద్ జిల్లా చైర్మన్ పట్నం సునీత మహీందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించు కొని అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు, మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకల్లో వికారాబాద్ జిల్లా చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్నం సునీత మహీందర్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత గౌడ్ లు పాల్గొన్నారు. తొలుతగా బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళ సోదరీమణులందరికి, ప్రపంచ మహిళ సోదరిమనులందరికి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల అభ్యున్నతికి చేపడుతున్న సంక్షేమ పథకాలు, ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి ముఖంలో సంతోషమే లక్ష్యంగా పని చేస్తూ జనాభాలో సగం కంటే ఎక్కువగా ఉన్న మహిళల సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం, భద్రత కై కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ, సంరక్షణ, కార్యక్రమాల నేపథ్యంలో మహిళ దినోత్సవ సంబరాలను అంబరాన్నిటేలా ఘనంగా నిర్వహించుకోవలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇప్పటికే అమలు చేసిందని,ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేనివారికి ఇంటి స్థలం,5 లక్షల రూపాయల సాయం అందచేయడం జరుగుతుందని, మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల రూ.2500 ఆర్థిక సహాయం, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు 250 చదరపుగజాల ఇంటి స్థలం, చేయూత పథకం కింద నెలకు 4000 రూపాయల పింఛన్ మరియు దివ్యాంగులకు 6000 రూపాయల పెన్షన్లను ప్రభుత్వం త్వరలో అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్,మనెపల్లి సాంబశివరావు,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,ఏకాంత్ గౌడ్, ఇస్మాయిల్, బాష్పక యాదగిరి, జిల్లా మహిళ అధ్యక్షురాలు జయమ్మ, మహిళ నాయకురాలు మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డి, నాగమణి, కల్పన, శిరీష సతూర్, శ్రీదేవి,వసంత,మనెమ్మ,శ్రీలక్ష్మీ,మౌనిక,లీల,విజయపద్మావతి,శాంత,పార్వతి,రాణి,విజయమ్మ,మనెమ్మ,భాగ్యలక్ష్మి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీల నాయకులు,అనుబంధ కమిటీ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,పార్టీ శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.





# ఖాళీ జాగా.. వేసెయ్ పాగా!

**రాత్రి నిర్మాణం..తెల్లారేసరికి సున్నం!**

**కుటుంబంతో నివాసం..**

**దత్తాత్రేయ కాలనీలో కోట్లు విలువ చేసే సెప్టిక్ ట్యాంక్ స్థలం కబ్జా..**

**సుమారు వెయ్యి గజాల స్థలం కబ్జా..**

**కోట్లు దండుకుంటున్న కబ్జాదారులు..**

**నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న మున్సిపల్ అధికారులు..**

**విలువైన భూమిని కాపాడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని స్థానికుల డిమాండ్..**

**కూకట్‌పల్లి, వెలుతురు:** హైదరాబాద్ మహానగరంలో భూముల ధరలకు రెక్కలు వచ్చి సామాన్యులకు అందుబాటులో లేని స్థాయికి చేరాయి. దీంతో కాళీ జాగా కనిపిస్తే చాలు భూ రాబంధులు రెచ్చిపోతున్నారు. రాత్రి ఖాళీగా కనిపించే ప్రదేశంలో తెల్లారేసరికి నిర్మాణాలు వెలిసి కనిపిస్తాయి. కొన్ని గంటల్లో నిర్మాణాలు చేపడుతున్నారు. అక్కడ ఖాళీగా కనిపించడమే పాపం అన్నట్టు ఉంటుంది. కేవలం నిర్మాణాలు చేపట్టడమే కాకుండా 50 గజాల ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పోటీపడి మరి కబ్జా చేసి రూ. లక్షల్లో విక్రయిస్తున్నారు. ఈ తతంగం అంతా ఏదో మారుమూల ప్రాంతంలో కాదు కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ దత్తాత్రేయ కాలనీ లో జరుగుతున్న తతంగం. అయితే దత్తాత్రేయ నగర్ కాలనీ ఏర్పాటు జరిగినప్పుడు కాలనీ వాసులకు 30 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఇండ్ల పట్టాలు పంపిణీ చేసింది. అప్పటి ప్రభుత్వమే ప్రజా అవసరాల దృష్ట్యా అక్కడ మురుగు వ్యర్థాల కొరకు సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం చేశారు. అయితే కాలక్రమేనా ఇప్పుడు అది వినియోగంలో లేకపోవడంతో కబ్జాదారుల కన్ను పడింది. సుమారు వెయ్యి గజాల సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని కబ్జా చేసి



ఒక వ్యక్తి అక్రమంగా రాత్రికి రాత్రే 50 గజాల చొప్పున గదులు నిర్మించి రూ.2 కోట్ల పై చిలుక వరకు విక్రయాలు జరుపుతున్నట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం కాలాక్షేపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో అక్కడ నిర్మించిన గదులను వారం రోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారులు ఆదేశాల మేరకు సిబ్బంది కూల్చివేశారు. కానీ కూల్చివేతలు చేసిన మరుసటి రోజు రాత్రే తిరిగి ఆ వ్యక్తి ఏ మంత్రం భయం లేకుండా అక్రమంగా గదుల పునర్నిర్మాణం చేపట్టి తెల్లవారేసరికి సున్నం వేసి కుటుంబంతో సహా నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో మున్సిపల్ అధికారులు నిర్మాణ పనుల సామాగ్రిని తీసుకెళ్లి అక్రమ నిర్మాణ దారులకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చి పది రోజులు దాటిన అతని నుంచి ఎలాంటి సమాధానం రాకపోయినా జిహెచ్ఎంసి అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అయితే అక్రమ నిర్మాణ దారుల



నుండి మున్సిపల్ అధికారులు భారీ ముడుపులు పుచ్చుకొని ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని స్థానిక కాలనీవాసులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అంతేకాకుండా మున్సిపల్ అధికారులే త్వరగా పని పూర్తి చేసుకోవాలని అక్రమ నిర్మాణ దారుడికి సూచించినట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ఆ స్థలాన్ని కాపాడి కాలనీ సంక్షేమం కోసం ఆ స్థలాన్ని పార్కు గాని, ఆట స్థలానికి గాని, మరే ఇతర సౌకర్యాల కోసం వినియోగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ జయంతిని విజయవంతం చేయాలి



**సిద్దిపేట అర్బన్, వెలుతురు మార్చ్07:** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట లో ఏర్పాటు చేసిన సమావేశంనీ కి ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి & మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ లింగంపల్లి యాదగిరి హాజరై మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని నాయకులను దిశా నిర్దేశం చేశారు.

దేశంలో మొట్టమొదటిసారిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను చట్టసభల్లో కూర్చోబెట్టి దేశానికే గుండెకాయ అయినా ఉత్తరప్రదేశ్లో మాయావతి గారిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత మాన్యశ్రీ కాన్షిరామ్ గారిది అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

బహుజన్ సమాజ్ పార్టీ సామాజిక న్యాయం కోసం అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బహుజనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వీరుడు అని ఈ సందర్భంగా వారు కొని ఆడారు బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరామూ జయంతిని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి రోమాల బాబు సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జ్ బాకూరి అశోక్ సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్ నంగునూరు మండల అధ్యక్షుడు ఖాతా మహేష్ రూరల్ మండలాధ్యక్షుడు కర్రే హరికిరణ్ చిన్నకోడూరు మండల అధ్యక్షుడు కొమ్ము ప్రశాంత్ నారాయణరావు పేట మండల అధ్యక్షుడు బండారి శంకర్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మహిళా నూతన కమిటి ఎన్నిక

**మేడిపల్లి, వెలుతురు:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి కోరారు.. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్ ఆద్వర్యంలో నూతన కమిటీని ఎన్నకున్నారు.. ఎన్నికైన మహిళా కార్యకర్తలకు నియామక పత్రాను అందజేశారు.. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేతందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు.. రాజకీయాలలో మహిళకు సైతం పెద్ద పీఠ వేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు.. ఈ ఎన్నికలో ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి నందిత గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీమతి శారదా గౌడ్, వైస్ ప్రెసిడెంట్లుగా శ్రీమతి అరుణ, అంజమ్మ, జాయింట్ సెక్రటరీ గా సుకునావత్ నిర్మల, కోశాధికారిగా శ్రీమతి దివ్య తదితరులు నియమితులయ్యారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు రంజిత్ రెడ్డి, పవన్ గౌడ్, ఎన్ఎన్ కే దుర్గ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి మజర్, పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్, సురేందర్ రెడ్డి, బర్రె నాగరాజు, సుదర్శన్ రెడ్డి, శరత్ గౌడ్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఆశ వర్కర్ల యూనియన్ ప్రెసిడెంట్‌గా లింగంపల్లి శోభ

**చేవెళ్ల (వెలుతురు న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ ప్రెసిడెంట్ గా లింగంపల్లి శోభ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కిష్టాపురం వకుల, ఉపాధ్యక్షురాలిగా చాకలి సువర్ణ, కోశాధికారిగా రజిని, సహాయ కార్యదర్శిగా ప్రమీల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు లింగంపల్లి శోభ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షురాలిగా నియమించిన రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు




మైముదా, ఉపాధ్యాక్షురాలు శ్రీదేవిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి బీమ్ భరత్ హాజర య్యారు. నూతనంగా వర్కర్ల యూనియన్ సభ్యులకు జ్యోతి శుభాకాంక్షలు తెలియ జేశారు. జ్యోతి మాట్లాడుతూ ఐఎన్ టియుసి యూనియన్ బలోపేతానికి సహకరిస్తానని, ఆశా వర్కర్లకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## విద్యార్థుల ప్రతిభను

# వెలికితీసే క్విజ్ పోటీలు...

## నవాబ్‌పేట్ మండల విద్యాధికారి గోపాల్...

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని నవాబ్ పేట్ మండల విద్యాధికారి గోపాల్ అన్నారు.శిక్షణ పౌండేషన్ ఆధ్వర్యంలో ఏక్ మామిడి కాంప్లెక్స్ స్థాయి 2024 క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గోపాల్ హాజరై



క్విజ్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మేథస్సును గుర్తించేందుకు శిక్షణ ఫౌండేషన్ సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు.క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులకు సమయ పాలనపై సరైన స్పష్టత వస్తుందన్నారు.సామాజిక బాధ్యతలో భాగంగా విద్యారంగ అభివృద్ధికి ప్రోత్సాహకాలు అందించడంతో పాటు క్విజ్ పోటీలు శిక్షణ ఫౌండేషన్ సంస్థ నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

ఈ పోటీల్లో ఎంపీపీఎస్ మీనేపల్లి కలాన్ పాఠశాల మొదటి స్థానంలో నిలవడంతో విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జ్ హెచ్ఎం రాజు,మండల అధికారి అబ్దుల్ రహిమాన్,మీనేపల్లి కలాన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ శిక్షణా ఫౌండేషన్ జిల్లా సీనియర్ మెంటార్ రాములు,యాదయ్య, సత్యానంద్,లక్ష్మీనారాయణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు అందుకున్న డాక్టర్ కొరని రవీందర్

**రాజేంద్రనగర్ (వెలుతురు):** హైదరాబాద్ యూనివర్సిటీ మరియు ప్రిపుల్ అర్ అర్ అర్ సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ అవార్డుల ఎంపిక జె ఎన్ టీ యు యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలల బోధన అధ్యాపకుల విభాగంలో షాదన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాల ఈసీఈ డిపార్ట్మెంట్ నుండి బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డ్ ను జె ఎన్ టీ యు వైస్ ఛాన్సెలర్ కట్ట నర్సింహా రెడ్డి రాచకొండ సి పి మహేష్ భాగవత్ రిజిస్టర్ వెంకటేశ్వర్ రావు డైరెక్టర్ రజిని చేతుల మీద అందుకున్న డా. కొరని రవీందర్ ఈ కార్యక్రమం లో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.







# కేటీఆర్... నీ సవాల్ కు నేను సిద్ధం

- **మీ అయ్యను తీసుకురా.... కరీంనగర్‌కు ఎవరేం చేశారో చర్చించేందుకు రడీ....**
- **అభివృద్ధి, రామ మందిరంపై ఎన్నికల్లోకి వెళ్లేందుకు సిద్ధం**
- **నేను ఓడిపోతే... రాజకీయ సన్యాసం తీసుకుంటా**
- **నేను గెలిస్తే... బీఆర్ఎస్ పార్టీని మూసేస్తారా?**
- **దమ్ముంటే నా సవాల్ కు స్పందించాలి**
- **రాముడి పేరు చెప్పుకుని టిక్కెట్ తెచ్చుకున్న బతుకు మీ అయ్యది**
- **నోరు హద్దులో పెట్టుకో.... లేకుంటే కరీంనగర్ లో అడుగు పెట్టలేవ్...**
- **కేటీఆర్‌పై విరుచుకుపడ్డ బండి సంజయ్**
- **ప్రజాహిత యాత్రకు భారీగా తరలివచ్చిన జనం**

**చొప్పదండి పట్టణం వెలుతురు మార్చి 07:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎవరేం చేశారో చర్చించేందుకు సిద్ధమా? అంటూ మాజీమంత్రి కేటీఆర్ విసిరిన సవాల్ ను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ అభివృద్ధితోపాటు తాను చేసిన పోరాటాలు, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై కరీంనగర్ కమాన్ వేదికగా చర్చించేందుకు సిద్ధమన్నారు. తనతో చర్చించేందుకు కేసీఆర్ ను తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు ప్రతి సవాల్ విసిరారు. "కరీంనగర్ కు నేను చేసిన అభివృద్ధితోపాటు రాముడి అంశంపైనా ఎన్నికల్లోకి వెళుతున్నా... నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాం. ఓడిపోతే హిందుత్వం, బీజేపీ గురించి మాట్లాడను. మరి నేను గెలిస్తే... బీఆర్ఎస్ పార్టీని మూసేసి ఫాంహౌజ్ కే పరిమితమైతారా?"అటూ సవాల్ సంధించారు. రాముడి పేరు చెప్పుకుని ఆనాడు ఎన్టీఆర్ వద్ద ఎమ్మెల్యే టిక్కెట్ సంపాదించిన మీ అయ్య అదే రాముడి పేరున్న ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. ఇకపై తన గురించి మాట్లాడేటప్పుడు నోరు హద్దులో పెట్టుకుని మాట్లాడాలని,



అడ్డగోలుగా మాట్లాడితే కరీంనగర్ లో అడుగు కూడా పెట్టనీయబోమని వార్నింగ్ ఇచ్చారు. ప్రజాహిత యాత్రలో భాగంగా గురువారం రోజున సాయంత్రం చొప్పదండి పట్టణానికి విచ్చేసిన బండి సంజయ్ కు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలు చల్లి, పటాకులు పేల్చి ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి మంగళహారతి పట్టి స్వాగతం పలికారు. భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు, బీజేపీ కార్యకర్తలతో కలిసి పట్టణంలో పాదయాత్ర చేసిన బండి సంజయ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

## ముఖ్యాంశాలు....

- చొప్పదండి గడ్డ అంటేనే ధైర్యం ,సాహసానికి పెట్టింది పేరు
- పార్లమెంట్ ఎన్నికల్లో నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా? మీరు ఓడిపోతే నువ్వు మీ అయ్యా బీఆర్ఎస్ పార్టీ దుకాణం మూసుకొని రాజకీయ సన్యాసం తీసుకుంటారా? సవాల్ కి సిద్ధమా కేటీఆర్
- అయ్యా పేరు చెప్పుకొని మంత్రి అయ్యావు కేటీఆర్
- నీ బతుకు ఎందో చెప్పు,అమెరికాలో చిప్పలు కడిగిన నువ్వు నన్ను విమర్శిస్తావా కేటిఅర్
- కేటిఆర్ అసలు పేరు అజయ్ రావు. ఎన్టీఆర్ టికెట్ ఇవ్వకుంటే పేరు మార్చి నందమూరి తారక రామారావు అని పేరు పెట్టిండు
- పేరు పెట్టకుంటే మీ అయ్యకు టికెట్ వచ్చేదా కేటీఆర్?
- బరా బర్ రాముడి పేరు చెప్పుకొని కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా వస్తున్న
- కేసిఆర్ కొడుకు కేటీఆర్ కి ఏం రోగం వచ్చింది అక్క...నన్ను తిట్టి పోయిండు
- డేట్, టైం ఫిక్స్ చెయ్ కేటీఆర్ కరీంనగర్ అభివృధి పై చర్చకు సిద్దమా కేటిఆర్?
- కండకావరం, అహంకారం తలకెక్కి కేటిఅర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నాడు.
- ఎంపిగా ఏమి చేశానో అంటున్నావుగా .. అభివృద్ధి కి సంబంధించి మీ అయ్య కేసిఆర్ కు బుక్ లేట్ పంపించిన కేటీఆర్.
- రాముడి నీ వ్యతిరేకించే బీఆర్ఎస్ ,కాంగ్రెస్ నేతలకు చెప్తున్న..
- చనిపోతా అని తెలిసిన కూడా అయోధ్య కి పోయి కట్టడాన్ని కూల్చిన వ్యక్తిని నేను
- రాముడి గుడి కట్టడం కోసం వందల మంది కార్యకర్తలు చనిపోయారు
- దేవుడిని నమ్మని సన్నాసి కేటీఆర్. రాముడి గురించి మాట్లాడటానికి సిగ్గుండాలి.
- వేములవాడ ,కొండగట్టు, ధర్మపురి పోయి ఆలయాల అభివృద్ధి చేస్తా అని కెసీఆర్ మోసం చేసిన విషయాన్ని మర్చిపోకు కేటీఆర్
- అయోధ్యలో రాముడు జన్మించు కాబట్టే ప్రధాని మోదీ గారు గుడి కట్టి ప్రాణ ప్రతిష్ట జరిపించారు.
- రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు? మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు ఎందుకు అక్క
- అన్ని పనుల కోసం మోదీ నిధులు ఇచ్చారు అంటారు.ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు. ఈ సారి అలా చేయకండి దయచేసి.
- మీ కోసం రేయింబవళ్లు కొట్లాడింది మేము! జైలుకు వెళ్లిన. మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు.
- నాపై 100 కేసులు ఉన్నాయి. జీవితాలను ఆగం చేసుకొని కొట్లాడితే మీరు మాత్రం ఓటు కాంగ్రెస్ కి వేశారు.
- రేషన్ కార్డుల పేరు చెప్పి ఆరు గ్యారంటీలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుంది.
- నరేంద్ర మోడీ గారు సబ్సిడీలతో కలిపి రైతులకు 15 వేల రూపాయలు ఇస్తున్నారు.
- ఆరు గ్యారంటీలు అంటే కాంగ్రెస్ కి ఓటేశారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తాం అన్నారు. ఇప్పటివరకు హామీల మాత్రం అమలు కాలేదు. ఇక రెండు రోజులైతే ఎన్నికల కోడ్ వచ్చింది అంటూ హామీల అమలు ఇపుడు కాదు అంటూ కాంగ్రెస్ డ్రామా మొదలు పెడుతుంది.
- నరేంద్ర మోడీ గారికి ఓటు వేయకుంటే రైతుల సబ్సిడీ ,రేషన్ ఆగిపోతుంది.
- దయచేసి ఆలోచించండి అక్క మీ కోసం కొట్లాడిన మాకు ఓటేసి మోదీ గారికి ప్రధాని చేయండి.
- కరీంనగర్ లో ముస్లిం అందరి కలిసి అసెంబ్లీ ఎన్నికలో ఓడగొట్టారు. మీరు అందరూ ఇప్పుడైనా మేల్కొని ఎంపిగా గెలిపించండి.
- బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నా నన్ను ఎంపిగా గెలిపిస్తే నియోజక వర్గ అభివృద్ధి కోసం అత్యధికంగా కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తా
- కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెల్వదు.
- చాయ్ అమ్ముకునే వ్యక్తి మోదీ గారు అలాంటి వ్యక్తికి ఓటు వేసి మరోసారి ప్రధాని చేయవల్సిన బాధ్యత మీపై ఉంది.









# రంగధాంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**సిద్దిపేట అర్బన్, వెలుతురు మార్చ్07:**
మండల పరిషత్ ప్రాథమిక రంగధంపల్లి పాఠశాలలో గురువారం రోజున స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఒకరోజు పాఠ్యాంశాలు బోధించడం జరిగింది. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులు మారినప్పుడు ఉపాధ్యాయ ఎదుర్కొన్నటువంటిన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా టీ ప్రశాంత్ మండల విద్యాధికారిగా సిహెచ్ సృజన ప్రధానోపాధ్యాయులుగా ఎస్ శ్రీజ వ్యవహరించడం జరిగింది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞా దేవి భాగ్యలక్ష్మి సంతోషలక్ష్మి గణేశ్ మరియు పద్మ మొదలగు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసిన రాజగోపాల్‌పేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి

**నంగునూరు మండలం, వెలుతురు మార్చ్07:**
గురువారం తెల్లవారుజామున నంగునూరు మండలం అక్కేనపల్లి గ్రామానికి చెందిన ఆరు ట్రాక్టర్లు ప్రభుత్వం అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు



పొందకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసిన రాజగోపాల్ పేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి సమాచారం తెలుసుకున్న ఎస్ఐ భాస్కర్ రెడ్డి అక్కేనపల్లి గ్రామ పెద్ద వాగులకు వెళ్లి 1.నూనె రాజు 2.జంగొని శ్రీకాంత్ 3. సందెబాయిన మల్లేశం 4. తిప్పని చంద్రశేఖర్ 5. పుదరి వంశీ 6. గొనేపల్లీ మల్లయ్య ట్రాక్టర్లు పట్టుకొని కేస్ నమోదు చేయనైనది అని రాజగోపాల్ పెట్ ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెల్పినరు.

# స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 24 వర్ధంతి

**రామన్నపేట యాదాద్రి జిల్లా, వెలుతురు న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంశాఖ మంత్రివర్యులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా



వెల్లంకిలో స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు పోచబోయిన నర్సింహా , టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి నకిరేకంటి గణేష్, మండల తెలుగు యువత నాయకులు పోచబోయిన మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నిమ్మల మధు, నకిరేకంటి రవీందర్ , తాటిపాముల రాజు , కుర్మ మహేందర్ , జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపాముల ప్రకాష్ గౌడ్ , ఉపేందర్ చారి , కందాల దేవేందర్, అంజిరెడ్డి , ఉమ్మేయ ,లచ్చయ్య టిడిపి కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది .

## పాలమూరు బిడ్డవు కాదు..
# చంద్రబాబు పెంపుడు బిడ్డవు

- ఆకలిచావులు, ఆత్మహత్యలపై రేవంత్‌కు ఉన్న ఆర్తి ఏంటి ?
- పాలమూరులో ఇంటింటికి తాగునీళ్లు ఇవ్వడం విధ్వంసమా?
- రేవంత్ ది ఉన్మాద భాష
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, మాజీ కార్పోరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్



**హైదరాబాద్, వెలుతురు న్యూస్:**
పాలమూరు సభలో రేవంత్ వ్యాఖ్యలను హైకోర్టు, సుప్రీం కోర్టులు సుమొటోగా స్వీకరించి చర్యలు తీసుకోవాలి. పదే పదే పాలమూరు బిడ్డను అని ఐడెంటిటీ క్రైసిస్ కోసం రేవంత్ తాపత్రయపడుతున్నాడు. అసలు పాలమూరు వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యలపై రేవంత్ కు ఉన్న ఆర్తి ఏంటి ?పాలమూరు మీద ప్రేమ ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మోడీ సభలో జాతీయహోదా కావాలని ఎందుకు అడగలేదు ?

రేవంత్ ది ఉన్మాద భాష .. దీనిని ప్రజలు గమనిస్తున్నారు. రాజ్యాంగబద్ధ ప్రమాణం చేసి నేరపూరిత భాష మాట్లాడడం విధ్వంసం, అరాచకత్వం, టెర్రరిజం ప్రోత్సహించేలా ఉన్నది.రాజకీయ పరిశీలకులు, మేధావులు అసహ్యించుకునేలా రేవంత్ మాటలు పద్ధతి కాదు అని ఎన్నిసార్లు చెప్పినా రేవంత్ పదే పదే నేను అలాగే చేస్తా అంటున్నాడు.

బొందవెడ్తం, పండబెట్టి తొక్కుతాం, పేగులు మెడల వేసుకుంటాం అనేవి ఏం మాటలు? త్యాగాల తెలంగాణలో ప్రజలు స్వేచ్ఛగా మలిగేలా కేసీఆర్ పదేళ్లు పాలించారు. కేసీఆర్ మీద, ప్రభుత్వం మీద తాహతు లేనివాళ్లు, అనామకులు, స్థాయి లేని వాళ్లు అవాకులు, చెవాకులు పేలినా ప్రభుత్వం, పార్టీ శ్రేణులు హుందాగా వ్యవహరించారు. తన పక్కన ఉన్న వారితోనే ముప్పు అని రేవంత్ భావిస్తున్నట్లుంది .. కేసీఆర్ పేరుతో వారిని తిడుతున్నట్లుంది.విధాన పరమైన అంశాలు మాట్లాడకుండా వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు.కాంగ్రెస్ గురించి గతంలో రేవంత్ మాట్లాడిన వీడియోలు ఆన్ లైన్ లో ఉన్నాయి.కాంగ్రెస్ పాలనలో సర్వం నష్టపోయిన పాలమూరుకు సాగునీళ్లు, ఐదు మెడికల్, ఒక ఫిషరీస్ కాలేజీలు ఇచ్చింది కేసీఆర్. రైతుబంధు, సాగునీళ్లు ఇచ్చిన కేసీఆర్ ను దుర్మార్గుడు అని నువ్వు అంటే ప్రజలు ఒప్పుకుంటారా?

గత ఏడాది 14 శాతం అధిక వర్షపాతం వచ్చినట్లు ఐఎండీ రిపోర్టు ఇచ్చింది. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు ప్రణాళికబద్దంగా పనిచేసి ప్రజలకు నీళ్లు అందించాం.కరెంటు, రవాణా, ట్రాఫిక్ అన్ని రంగాల్లో నిస్తేజం నెలకొన్నది .. ప్రభుత్వానికి ఒక ప్రణాళిక, ముందుచూపు లేదు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న పార్లమెంటు స్థానాలు కేవలం 55 మాత్రమే .. ఈసారి అవి అయినా ఉంటాయో ? ఒకటి రెండు మీద పెరుగుతాయో.

రాహుల్ దేశమంతా తిరుగుతున్నాడు .. కాంగ్రెస్ చిన్న సైజు ప్రాంతీయపార్టీ. తెలంగాణలో అధికారం వస్తే ఇక దేశమంతా అధికారం అన్నట్లు రేవంత్ భావిస్తున్నాడు. ప్రజలకు మేలు జరగాలని కేంద్రంతో సఖ్యతగానే ఉన్నాం .. అనేక అంశాల్లో మద్దతు ఇచ్చాం. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలు, కృష్ణా జలాల పంపిణీ కోసం అనేక సార్లు కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర సహకారం అందదు అని తెలుసుకున్నాక దూరంగా ఉన్నాం. రేవంత్ కు మోదీ పెద్దన్న అయితే రాహుల్ ఏం కావాలి ? నెలలో ఎన్నికలు పెట్టుకుని మోడీ సహకారం అడగడం అంతర్లీనంగా రేవంత్ ఆలోచన తెలుస్తున్నది. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలకు నియామకపత్రాలు ఇచ్చి, మేము 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం అని చెప్పడం మందికి పుట్టిన బిడ్డ మా బిడ్డ అని చెప్పుకోవడమే.

48 గంటల్లో గ్రూప్ 2,3 పోస్టులు పెంచకుంటే ఆమరణ దీక్ష చేస్తామని నిరుద్యోగులు చెబుతున్నారు. కేసీఆర్ విధ్వంసం చేశారు అని చెప్పడానికి సిగ్గుండాలి .. 90 శాతం పూర్తయిన పాలమూరు రంగారెడ్డి పథకం కానరావడం లేదా ?

పాలమూరులో ఇంటింటికి తాగునీళ్లు ఇవ్వడం విధ్వంసమా ?11 లక్షల ఎకరాలకు సాగునీళ్లు ఇవ్వడం విధ్వంసమా ?పండిన పంటలు, ప్రభుత్వ కొనుగోళ్లు అబద్ధమా? కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పచెప్పినందుకు రేవంత్, కాంగ్రెస్ పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పాలి.గతంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రజలకు నీళ్లిచ్చాం తప్పితే గత ప్రభుత్వం మీద నిందలు వేసి పక్కన పెట్టలేదు. మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలి .. హుందాతనం అలవర్చుకోవాలి.కాంగ్రెస్, బీజేపీల ఉమ్మడి శత్రువు కేసీఆర్ .. ఆ రెండు జాతీయ పార్టీలు ఒకరిని ఒకరు విమర్శించుకోరు. సంస్కార హీనంగా, అమానవీయంగా నెహ్రూ, అతని కుటుం బాన్ని బీజేపీ విమర్శిస్తుంటే కాంగ్రెస్ నేతలు కళ్లప్పగించి చూస్తున్నారు రాహుల్ మీద వ్యాఖ్యలను ఖండించింది ఒక్క కేసీఆర్ .. అదే కేసీఆర్ గొప్పతనం.

అనేక ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీకి అనుకూలంగా పనిచేసింది .. రాష్ట్ర కాంగ్రెస్ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి సహకరించే దోరణిలో ఉన్నది. రాష్ట్ర కాంగ్రెస్ లో ఎవరి కూటములు, ఎవరి ప్రయోజనాలు, ఆలోచనలు వారికి ఉన్నాయి. ఇప్పటికైనా హుందాగా మాట్లాడాలి.. లేకుంటే జరగబోయే పరిణామాలకు వారిదే బాధ్యత.



# వైభవంగా ప్రాచీన శివాలయ బ్రహ్మోత్సవాలు

**నారాయణపూర్, వెలుతురు న్యూస్:**
సంస్థాన్ నారాయణపురం ప్రాచీన శివాలయం బ్రహ్మోత్స వాలు ఆలయ కమిటీ అధ్యక్షులుపాలకూర్ల యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

గురువారం రోజున హోమం కుంకుమా ఆర్చనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు పాలకూర్ల గిరి, ప్రధాన కార్యదర్శి పాలకూర్ల సతీష్,ఆలయ కమిటీ సభ్యులు వందనపు రమేష్ గుప్త, సుర రాజయ్య గుప్త, సూరపల్లి జోహార్, బద్దం లింగస్వామి , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.



# పేట్ బషీరాబాద్‌లో కేటాయించిన 38 ఎకరాల అప్పగింతకు చొరవ చూపించాలి

**మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డికి**
**జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌజింగ్ సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, వెలుతురు న్యూస్**
సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి జవహర్ లాల్ నెహ్రు జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌజింగ్ సొసైటీకి పేట్ బషీరాబాద్ లో కేటాయించిన 38 ఎకరాలు అప్పగింతకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చొరవ చూపించాలని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి కి సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్ బషీర్ బాగ్ దేశోద్దారక భవన్ లో శ్రీనివాస్ రెడ్డి ని ఇటీవల కొత్తగా ఎన్నికైన సొసైటీ ప్రెసిడెంట్ బొమ్మగాని కిరణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఆర్.రవికాంత్ రెడ్డి, సీఈఓ ఎన్.వంశీ శ్రీనివాస్, డైరెక్టర్స్ పి.వి.రమణరావు, కె.అశోక్ రెడ్డి బుధవారం కలిశారు. ఆయనను శాలువా, బొకేతో సత్కరించారు.

పేట్ బషీరాబాద్ భూమి అప్పగింతకు సంబంధించి వినతి పత్రాన్ని సమర్పించారు. 2008 నుంచి జరిగిన పరిణామాలు, ప్రభుత్వానికి మార్కెట్ ధర రూ. 12 .33 కోట్లు చెల్లింపు, కేటాయించిన 70 ఎకరాలు మొత్తం సొసైటీ కి స్వాధీన పరచమని వివిధ దశల్లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన



తీర్పులు శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. భూమి కేటాయింపునకు సంబంధించిన జీఓ కాపీలు, సుప్రీం కోర్టు తీర్పు పత్రులను అందజేశారు.

సుప్రీం కోర్టు తీర్పు అనంతర పరిణామాలపై కూడా కూలంకుషంగా చర్చించారు. భూమి అప్పగింతకు సంబంధించి చొరవ చూపించాలని చేసిన విజ్ఞప్తిపై కె.శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు శివ శెట్టి గౌరయ్య దశదినకర్మ

**పూలమాల లేసి నివాళులర్పించిన అర్పించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**వెలుతురు న్యూస్, చిట్యాల నల్గొండ జిల్లా:**
చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు శివశెట్టి గౌరయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి
పూలమాలవేసి నివాళులర్పించిన దైదా రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గుండ్రంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, Mptc దుబ్బ కుమార్ పద్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల సత్తయ్యగౌడ, కాంగ్రెస్ నాయకులు బత్తుల మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ అసి రెడ్డి బుచ్చిరెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ గోపాల్ నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రు, మత్స్యశాఖ అధ్యక్షుడు అన్నబోయిన రమేష్, బండ అంజయ్య, బండ కృష్ణయ్య బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థాన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**వెలుతురు న్యూస్ నారాయణపూర్ మార్చి 07:**
వరంగల్ జిల్లా జనగామలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సంస్థాన్ కాంగ్రెస్ పార్టీ మండల




నాయకులు. ఈ కార్యక్రమంలో గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి, ఉప్పల లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ముద్దంగుల నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, రాచకొండ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.


# బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఆత్కూరి రాములుని ఎన్నిక చేయగా సుర్వి రాజును ఎలా ప్రకటిస్తారు..?

**బిజెపి మండల పార్టీ**

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండల భారతీయ జనతా పార్టీ మండల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల బిజెపి అధ్యక్షునిగా వావిళ్ళపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆత్కూరి రాములు ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి నూతన కమిటీ మండల బిజెపి నాయకులు తీర్మానం చేయడం జరిగింది.. ఈ తీర్మాన ధ్రువీకరణ పత్రాన్ని జిల్లా పార్టీ కార్యాలయానికి 4తేదీన సమావేశం నిర్వహించి పంపించడం జరిగింది. అందుకు బదులుగా మండలంలోని అల్లందేరి చెరువు గ్రామానికి చెందిన సుర్వి రాజు గౌడ్ పేరుని తప్పుడు సమాచారంతో ప్రకటించడం జరిగింది..ఇది వాస్తవం కాదని మండల నాయకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.







# 'ది రేజ్ అఫ్ భీమా' విడుదల

మాచో హీరో గోపీచంద్ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా. ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్ గా నిర్మించారు. టీజర్, ట్రైలర్, పాటలు ఇలా సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.

తాజాగా మేకర్స్ 'ది రేజ్ అఫ్ భీమా' ట్రాక్ ని విడుదల చేశారు. స్టార్ కంపోజర్ రవి బస్రూర్ పవర్ ప్యాక్డ్ ట్రాక్ గా స్వరపరిచారు. హై ఎనర్జిటిక్ బీట్స్ ఎక్స్‌ట్రార్డినరీ గా వున్నాయి.

రవి బస్రూర్, సంతోష్ వెంకీ లిరిక్స్ అందించడంతో పాటు హై ఆక్టేన్ వోకల్స్ పాడారు. భీమా క్యారెక్టర్ పై చిత్రీకరించిన ఈ పాటలో హై పవర్డ్ అవతార్ లో అలరించారు గోపిచంద్.

ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. భీమా మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.



# 'ఓం భీమ్ బుష్' ఫస్ట్ సింగిల్ బ్యాంగ్

హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన 'ఓం భీమ్ బుష్' అవుట్ అండ్ అవుట్- ఎంటర్‌టైనర్ తో ప్రేక్షకులని ఆలరించబోతున్నారు. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా 'ఓం భీమ్ బుష్' ఫస్ట్ సింగిల్ బ్యాంగ్ బ్రోస్ పాటని విడుదల చేసిన మేకర్స్ మ్యూజికల్ జర్నీని ప్రారంభించారు. సన్నీ ఎం.ఆర్ ఈ పాటని లైవ్లీ గా కంపోజ్ చేశారు. లక్ష్మీ ప్రియాంక అందించిన లిరిక్స్ చాలా క్యాచీగా వున్నాయి. ఆదిత్య అయ్యంగర్, డింకర్ కల్వల, వివేక్ హరిహరన్, రుత్విక్ తలశిల్కర్, సన్నీ %వీ.=% కలసి డిలైట్ ఫుల్ గా అలపించారు.

ఈ పెప్పీ నంబర్‌లో శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఎనర్జిటిక్‌గా కనిపించారు. ఈ ముగ్గురి డ్యాన్స్ మూమెంట్స్ మేజర్ హైలెట్. ముగ్గురూ కలర్‌ఫుల్ దుస్తుల్లో మెరిసిపోతుంటే, ప్రియా వడ్లమాని తన గ్లామర్ తో ఆకట్టుకున్నారు. వైబ్రెంట్ అండ్ లావిష్ సెట్‌లో చిత్రీకరించిన ఈ పాటకు అద్భుతమైన స్పందన వస్తోంది. ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్య మీనన్, రచ్చ రవి కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ఈ చిత్రానికి రాజ్ తోట సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, శ్రీకాంత్ రామిశెట్టి ఆర్ట్ డైరెక్టర్ కాగా, విజయ్ వర్ధన్ ఎడిటర్.

'ఓం భీమ్ బుష్' మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.

మహాశివరాత్రి సందర్భంగా పాన్ ఇండియా మూవీ రికార్డ్ బ్రేక్ ఘనంగా విడుదలవుతుంది. నిహార్ కపూర్, యాక్టర్ నాగార్జున, సత్య కృష్ణ, టి. ప్రసన్నకుమార్, రఘ్దా ఇఫ్తాకర్, సంజన, శాంతి తివారి, సోనియా, కాశీ విశ్వనాథ్ ప్రధాన పాత్రలో నటించిన పాన్ ఇండియా మూవీ రికార్డ్ బ్రేక్. శ్రీ తిరుమల

# మహాశివరాత్రి సందర్భంగా 'రికార్డ్ బ్రేక్' చేస్తుందా?

తిరుపతి వెంకటేశ్వర ఫిలింస్ బ్యానర్ పై చదలవాడ పద్మావతి గారు నిర్మాతగా చదలవాడ శ్రీనివాసరావు గారు దర్శకునిగా ఈ సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. ఈ సినిమాకి కథ అంగిరెడ్డి శ్రీనివాస్ గారు అందించగా డిఓపిగా కంతేటి శంకర్ మరియు సాబు వర్గీస్ మ్యూజిక్ అందించారు. ఈ సినిమాకు వేసిన ప్రీమియర్ షోలకు మంచి స్పందన లభించగా ప్రేక్షకులు ముందుకు మార్చ్ 8ని తీసుకురాబోతు న్నారు.




ఈ సందర్భంగా చదలవాడ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ : ఐదు సంవత్సరాల నుంచి కష్టపడి తయారు చేసిన మా సినిమా రికార్డ్ రేపు రిలీజ్ అవబోతోంది. ఇన్ని సినిమాలు చేసిన ఎప్పుడూ ఈ సినిమాను ప్రమోట్ చేయండి అని అడగలేదు కానీ ఈ రికార్డ్ బ్రేక్ సినిమా మీడియా ప్రేక్షకులు అందరూ ప్రమోట్ చేసే సక్సెస్ చేయాలి. ఇది ఒక మంచి మెసేజ్ ఉన్న సినిమా. మార్నింగ్ షో ఓపెనింగ్స్ మంచిగా వస్తే ఈవినింగ్ కల్లా సినిమా కచ్చితంగా పుంజుకుంటుంది. మార్నింగ్ షో కి వచ్చి చూడండి సినిమా బాగోకపోతే ఎవరూ రావద్దు బాగుంటే మటుకు ఖచ్చితంగా సినిమా ని సపోర్ట్ చేయాలి అని నా విన్నపం. ఒక కథానాయకుడు కథానాయకి అనేదానికి ఈ సినిమా ద్వారా ఒక గొప్ప నిర్వచనం చెప్పబోతున్నాం. కథానాయకుడు కథానాయక అని కాకుండా ఒక మంచి సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబో తున్నాం. ఒక గొప్ప చిత్రం తీసానన్న గర్వంగా చెప్పగలను. ఇటువంటి సినిమాలను ఆదరిస్తే నాలాంటి ఎంతోమంది దర్శకులు ఇండస్ట్రీకి వస్తారు. ఐదేళ్ల కష్టం నాతోపాటు ఉండి నాలో భాగమైన అజయ్ కో డైరెక్టర్ రాఘవ నాకు సహకరించిన నా ఆర్టిస్టులు టెక్నీషియన్ టీం మ్యూజిక్ డైరెక్టర్ అందరూ కూడా చాలా కష్టపడి పనిచేశారు. అంగిరెడ్డి శ్రీనివాస్ అందించిన కథ డిఓపిగా కంతేటి శంకర్ పనితీరు చాలా బాగున్నాయి. చలపతి రావు గారు ఈ సినిమాలో నటించడం సినిమాకి చాలా ప్లస్ పాయింట్ అవుతుంది. ఈ సినిమాని ప్రేక్షకులు ఆదరించి మమ్మల్ని ఆశీర్వదించి పెద్ద సక్సెస్ చేయాలి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ టి. ప్రసన్నకుమార్ గారు మాట్లాడుతూ : కరోనా కాలంలో పేస్టింగ్ బాయ్స్ దగ్గర నుంచి ఎగ్జిక్యూటివ్స్ దగ్గర నుంచి ప్రతి ఒక్కరికి కష్టంలో ఉన్న అందరిని ఆదుకున్న వ్యక్తి చదలవాడ శ్రీనివాసరావు గారు. మనం ఎదుటివారికి సేవ చేస్తే దేవుడు మనకు పదింతలు ఇస్తాడు అని నమ్మి ఉండే వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి ఈ రోజున ఈ రికార్డు బ్రేక్ సినిమా చేశారు. ఇందులో పెద్దపెద్ద ఆర్టిస్టులు ఎవరూ లేకపోయినా క్యారెక్టర్లు కనబడాలి అని నమ్మిన వ్యక్తి. ఒక మంచి సబ్జెక్ట్ ఎంచుకుని ఈ సినిమా తీశారు. రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు అలాగే రైతుల గురించి అదేవిధంగా ప్రతి భారతీయుడు గర్వించే సినిమా ఇది. ఇద్దరు అనాథలు వరల్డ్ రెజ్లింగ్ వరకు ఎలా వెళ్లారు అనే కాన్సెప్ట్ చాలా బాగా చిత్రీకరించారు. ఈ సినిమా చేయడం చాలా రిస్క్ అయినా కూడా ఆయన సాహసంతో ఈ సినిమాని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నారు. ప్రేక్షకుల సినిమాను చూసి సపోర్ట్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నిహార్ కపూర్ గారు మాట్లాడుతూ : ఈ సినిమా కోసం మేం పడిన కష్టం షూటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ విఎఫ్ఎక్స్ ఇవన్నీ మీరు 70mm స్క్రీన్ మీద చూస్తేనే మీకు తెలుస్తుంది. ఈ సినిమాలో దేశభక్తి, మదర్ సెంటిమెంట్, డివోషన్, రైతుల కష్టం ఇలాంటి ఎన్నో విషయాలు ఉన్నాయి. ఫుల్ ఎక్స్పీరియన్స్ కచ్చితంగా థియేటర్లోనే వస్తుంది. ఖచ్చితంగా ఈ సినిమా ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. ప్రతి ఇండియన్ చూడాల్సిన సినిమాగా ఈ సినిమాని 8 భాషల్లో విడుదల చేస్తున్నాం. మా ఈ ప్రయత్నాన్ని ప్రేక్షకులు సపోర్ట్ చేయాలని ఈ సినిమాని ఆదరించి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

# 'ప్రసన్న వదనం' టీజర్ ఓకే... సినిమా సంగతేంటో?



యంగ్ ట్యాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందుతున్న సస్పెన్స్ థ్రిల్లర్' ప్రసన్న వదనం'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్ గా పని చేసిన అర్జున్ వై కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జెఎస్ మణికంఠ, టి ఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల ఈ సినిమా ఫస్ట్ లుక్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ టీజర్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. డైరెక్టర్ సాయి రాజేష్ ఈ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

సుహాస్ తన అమ్మ నాన్నల ఫోటోని గుర్తుపట్టని హాస్పిటల్ సీన్ తో మొదలైన టీజర్ ఆద్యంతం ప్రేక్షకులని కట్టిపడేసింది. టీజర్ లో చూపించిన పాత్రల మొహాలపై బ్లర్ ఎఫెక్ట్ తో ప్రజెంట్ చేసి, తర్వాత ఈ కథ వెనుక వున్న అసలు కాన్సెప్ట్ ని రివిల్ చేశారు. 'ఫేస్ బ్లైండ్ నెస్' నేపథ్యంలో ఈ కథ ఉండబోతుంది. దర్శకుడు కాన్సెప్ట్, క్రైమ్ ఎలిమెంట్స్ ని స్క్రీన్ ప్లే లో బ్లెండ్ చేసిన విధానం చాలా ఆసక్తికరంగా వుంది. సుహాస్ గతంలో ఎన్నడూ చేయని ఇంటెన్స్ పాత్రలో కనిపించారు. తన సహజమైన నటనతో మెస్మరైజ్ చేశారు. వైవా హర్ష, నందు, నితిన్, హర్ష వర్ధన్ పాత్రలు కూడా కీలకంగా కనిపించాయి. టీజర్ కి విజయ్ బుల్గానిన్ అందించిన నేపథ్య సంగీతం సస్పెన్స్ ని మరింత ఎలివేట్ చేసింది. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్ లో వున్నాయి. మొత్తానికి టీజర్ యూనిక్ కాన్సెప్ట్, సస్పెన్స్ ఎలిమెంట్స్ తో చాలా క్యురియాసిటీ పెంచింది.

టీజర్ లాంచ్ ఈవెంట్ లో ముఖ్య అతిధిగా పాల్గొన్న దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడుతూ.. టీజర్ అద్భుతంగా వుంది. కథలోని పాయింట్ అదిరిపోయింది. టీజర్ చాలా నచ్చింది. సుకుమార్ గారి అసోసియేట్ అర్జున్ ఈ సినిమాని డైరెక్టర్ చేయడం చాలా ఆనందంగా వుంది. టీజర్ చాలా నమ్మకాన్ని ఇచ్చింది. టీజర్ లో అందరూ బాగా చేశారు. విజయ్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. కథ నచ్చితే మ్యూజిక్ చేసే కంపోజర్ తను. మణికంఠ కలర్ ఫోటోకి సహ నిర్మాతగా చేశాడు. తనకి సినిమా అంటే పాషన్. ఈ సినిమా విజయం సాధిస్తే తను మరింత దూకుడుగా సినిమాలు చేస్తాడు. సుహాస్ కి చాలా కీలకమైన సినిమా ఇది. తను చాలా బిజీగా సినిమాలు చేస్తున్నారు. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి. యూనిట్ అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు.

హీరో సుహాస్ మాట్లాడుతూ..'ప్రసన్న వదనం' సినిమా చాలా బావుటుంది. ఇందులో నాకు నేనే కొత్తగా అనిపించాను. దర్శకుడు అర్జున్ కి ధన్యవాదాలు. తను సుకుమార్ గారి అసోసియేట్. అర్జున్ నరేషన్ సుకుమార్ గారిలానే వుంది. ఫేస్ బ్లైండ్ నెస్ మీద చేస్తున్న చాలా మంచి థ్రిల్లర్ ఇది. సినిమా చాలా బావొచ్చింది. అవుట్ పుట్ అదిరిపోయింది. టీజర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. సాయి రాజేష్ గారికి ధన్యవాదాలు. నిర్మాతలు మణికంఠ, ప్రసాద్ గారు సినిమా కోసం చాలా కష్టపడ్డారు. పాషన్ తో నిర్మించారు. సినిమాకి కావాల్సినది సమకూర్చారు. పాయల్, రాశి మంచి నటన కనబరిచారు. విజయ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇది పక్కాగా బ్లాక్ బస్టర్ అయ్యే సినిమా. అందులో డౌట్ లేదు' అన్నారు.

దర్శకుడు అర్జున్ మాట్లాడుతూ.. ముందుగా మా గురువు గారు సుకుమార్ గారికి ధన్యవాదాలు. ఆయన ఇచ్చిన నాలెడ్జ్ నాకు చాలా హెల్ప్ అయ్యింది. ప్రసన్న వదనం కథకు సుహాస్ యాప్ట్. నన్ను చాలా సపోర్ట్ చేశారు. సుహాస్ లాంటి హీరో దొరకడం నా అదృష్టం. నిర్మాతలు సినిమాకి బ్యాక్ బోన్ లా నిలబడి కావాల్సిన ప్రతిది ఎక్కడా రాజీపడకుండా సమకూర్చారు. రాశి, పాయల్, నితిన్ అందరూ చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. టెక్నికల్ టీం అంతా ది బెస్ట్ ఇచ్చారు. సినిమా చాలా సూపర్ గా వచ్చింది. అందరికీ నచ్చుతుంది." అన్నారు.

హీరోయిన్ రాశి సింగ్ మాట్లాడుతూ.. ప్రసన్న వదనం కథ వినప్పుడే చాలా కొత్తగా అనిపించింది. చాలా మలుపులు వున్నాయి. ఇందులో నా పాత్ర కూడా కొత్తగా వుంటుంది. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. సుహాస్ అద్భుతమైన నటుడు. ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా వుంది" అన్నారు.

నిర్మాతల మాట్లాడుతూ.. ముందుగా సాయి రాజేష్ గారికి ధన్యవాదాలు. అర్జున్ ఈ కథ చెప్పినపుడు చాలా కొత్తగా అనిపించింది.

తను సుకుమార్ గారి అసోసియేట్. కథ సుకుమార్ గారి మీటర్ లో ఉన్నప్పటికీ అర్జున్ కి అంటూ ఒక స్పెషల్ స్టయిల్ వుంది. సినిమా అద్భుతంగా వచ్చింది. సుహాస్ గారు మరింత కొత్తగా కనిపిస్తారు. ప్రేక్షకులు ఆద్యంతం ఎంజాయ్ చేసేలా సినిమా వుంటుంది. సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. త్వరలోనే సినిమాని థియేటర్స్ లో విడుదల చేస్తాం.' అన్నారు. చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

## కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన

### రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు

రాజేంద్రనగర్ (వెలుతురు):

చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డిని గురువారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ



సందర్భంగా ఉప్పరపల్లి బుద్వేల్ కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున రూ.20 లక్షల ఎంపీ నిధుల నుంచి మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.కృతజ్ఞతలు తెలిపిన వారిలో రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్,జాగృతి కన్వీనర్ రగడంపల్లి శ్రవణ్ కుమార్,బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కో-అప్షన్ సభ్యులు మలాకి రత్నం, మంగళారం శ్రీనివాస్ పంబాల రాజు తదితరులు ఉన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీ చేస్తున్న గుర్రం మచ్చేందర్

### రెండో రోజు సైకిల్ యాత్ర కొనసాగింపు

వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 07 :
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం ఒక యువ నాయకుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇండిపెండెంట్ గా పోటీ చేసి ప్రజల్ని మర్యాదపూర్వకంగా ఎల్లప్పుడూ నేను చూసుకుంటా అని వాళ్ల సంక్షేమ పథకాలను వాళ్ల పనులను గుర్తిస్తానని పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసి గెలిపిస్తే ప్రజల సంక్షేమాలు నేను చూసుకుంటానని నెరవేస్తా అన్నాడు.
అదేవిధంగా మొదటి రోజే పార్లమెంట్ సభ్యులు ఏడు నియోజకవర్గాలుగా సైకిల్ యాత్రను



ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో సభ్యులు గుర్రం మచ్చేందర్ అతన్ని తోటి కార్యకర్తలు కొందరు యువకులు పాల్గొనడం జరిగింది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 07 :
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా పట్లోల సంజీవరెడ్డి పాల్గొని మహిళా శక్తి నీ గుర్తు చేశారు. సృష్టికి



మూలం అమ్మ వారికీ శతకోటి వందనాలు . ఒక మగవాడి విజయానికి మూలం ఒక మహిళా అని గుర్తు చేశారు. మహిళా అందరూ ఉపాధి ఉద్యోగ రాజకీయ స్వయంకృషి రంగలో రాణించాలని అభివృద్ధికి బాటలు వేయాలని వారు కోరారు. నియోజకవర్గం మొత్తం మహిళా నాయకులు ఎమ్మెల్యే సతీమణి అనుపమ సంజీవరెడ్డి. ఎంపీపీలు చాంది భాయ్. మోతిబాయ్. సర్పంచ్లు పల్లవి స్వప్న.నాయకులురాలు జ్యోతి.వాణి. అపర్ణ. జయశ్రీ.ప్రతిభ.మహిళా టీచర్ లు ఆశ వర్కర్ లు అంగన్వాడీ కార్యకర్తలు .అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 07 :
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని మార్వాడి గల్లీ ప్రాథమిక పాఠశాలను ఈరోజు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది విద్యార్థుల హాజరు శాతం మధ్యాహ్న భోజనం పథకం తదితర రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థుల ఆదర్శ శాతాన్ని పెంచాలని ప్రైవేటు పాఠశాల కు దీటుగా ప్రభుత్వ పాఠశాల నడపాలని ఎమ్మెల్యే ఉపాధ్యాయులు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎంఈఓ విశ్వనాథ్ తదితరులు పాల్గొనడం జరిగింది.







## ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### బికెయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

కరీంనగర్, (వెలుతురు):
ఉపాధిహామీ కూలీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
గురువారం రోజున బొమ్మకల్ గ్రామంలో ఉపాధిహామీ పనులను సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు గత నాలుగు నెలలుగా బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రమకు తగిన ఫలితం లేకుండా పోతుందని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొలతల ఆధారంగా పని చూడకుండా కూలీల వేతనాలు పెంచాలని అన్నారు.ఆధార్ లింక్ తో పని చేసిన డబ్బుల మెసేజ్ వస్తున్న ఖాతాల్లో డబ్బులు పడడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత పాలకుల నుండి కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పనులకు మళ్లించడం వల్ల పని చేసిన 15 రోజులకే బిల్లులు పడాల్సింది పోయి నెలలు పడుతుందని ఆరోపించారు.
పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టం ప్రకారం ఉపాధిహామీ కూలీలకు రోజు వారీ కూలీ 600 రూపాయలు చెల్లించాలని,200 రోజులు పని కల్పించాలని,పని ప్రదేశాలు దూరంగా ఉంటే రవాణా ఖర్చులు ఇవ్వాలని.ఉపాధి కూలీలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,50 సంవత్సరాలు నిండిన వారికి 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని,పని గ్యారంటీ చట్టాన్ని అమలు చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో నల్లగొండ శ్రీనివాస్, విజయ, లక్ష్మీ,లలిత, జ్యోతి మాధవి,వనిత,శైలజ,రాజవ్వ,కనుక లక్ష్మీ, మల్లవ్వ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా సుర్వి రాజుగౌడ్

వెలుతురు న్యూస్ నారాయణపూర్:
బిజెపి సంస్థాన్ నారాయణపురం మండల పార్టీ అధ్యక్షులుగా సుర్వి రాజు గౌడ్ ని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియమించారు.. ఈ సర్దార్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో మండల పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహిస్తానని సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడప గడపకు చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.. దేశంలో ముచ్చటగా మూడోసారి మోడీ సర్కార్ ఏర్పడడం తథ్యమని, దానికోసం సంస్థాన్ నారాయణపురం మండలంలోని ప్రజలను చైతన్యపరిచి భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసేలా ప్రజలను చైతన్య పరిచే విధంగా మా కార్యాచరణ ఉంటుందని అన్నారు
నా నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి ,బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ ,యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ ,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ ,తంగెళ్ల




సత్తయ్య ,పార్టీ సీనియర్ నాయకులు సూరపల్లి శివాజీ ,భాస్కర నరసింహ గౌడ్,వంగరి రఘు ,దాసోజు వెంకటాచారి ,నందగిరి జగత్ గౌడ్ ,జక్కర్తి బిక్షం ముదిరాజ్ ,కుకుడాల మహేందర్ రెడ్డి , బండమీది కిరణ్ ముదిరాజు ,ఏనుగు బుచ్చి రెడ్డి , కొర్ర నరేందర్ నాయక్ , కొర్ర శంకర్ నాయక్ , శక్తి కేంద్ర ఇన్చార్జిలకు మండల పదాధికారులకు,బూత్ అధ్యక్షు లకు, భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండలకార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





## శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు..

### మార్కెట్లలో పెరిగిన సందడి....

సిద్దిపేట రూరల్, వెలుతురు మార్చ్07:
మహా శివరాత్రికి శివాలయాలు ముస్తాబయ్యాయి. శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న శైవ క్షేత్రాలన్నీ విద్యుత్ దీపాలు, రంగులతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. శివరాత్రి పండుగ సందర్భంగా మార్కెట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పండ్ల ధరలు మరింత ప్రియమయ్యాయి. ఇదిలా ఉండగా కొమురవెల్లి మల్లన్న ఆలయంలో నేడు ఘనంగా పెద్దపట్నం నిర్వహించనున్నారు.

### ముస్తాబైన శివాలయాలు

శివరాత్రి వేడుకలకు జిల్లాలో ఉన్న శివాలయాలు ముస్తాబయ్యాయి. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోటిలింగాల ఆలయంతో పాటు వర్గల్ స్వయంభూ లింగేశ్వరాలయం కొండపాక రుద్రేశ్వరాలయం హుస్నాబాద్ పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వర స్వామి ఆలయం నంగునూరు మండలం ఖాతా గ్రామంలోని మహాదేవుని ఆలయం నారాయణ రావుపేటలోని బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శివాలయాలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు. ఇందుకోసం ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.
శివరాత్రి వేడుక సందర్భంగా శివాలయాలకు రంగులు వేయించడంతో పాటు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. శివరాత్రి సందర్భంగా ఆలయాల్లో నేడు గణపతి పూజ దీపారాధన జాగరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### సందడిగా మార్కెట్లు

శివరాత్రి వేడుకల సందర్భంగా పట్టణ కేంద్రంలోని మార్కెట్లన్నీ సందడిగా మారాయి. శివరాత్రి పండుగ కోసం పండ్లు కూరగాయలు, దీపారాధనకు కంచుళ్లు ( దీపాంతలు ) కొనుగోలు చేసేందుకు భక్తులు భారీగా మార్కెటకు చేరుకున్నారు. దీంతో మార్కెట్ పరిసరాలు సందడిగా మారాయి.
ఒకేసారి జనం మార్కెట్లకు చేరడంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తింది. ఇదిలా ఉండగా శివరాత్రి పండుగ సందర్భంగా పండ్ల ధరలు అమాంతం పెంచేశారు. సాధారణ రోజుల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తుండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కొందరు హిందు భక్తులు కలిసి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో అతి తక్కువ ధరకు పండ్లు విక్రయించారు.
దీనికి భక్తుల నుండి అనూహ్య స్పందన వచ్చింది. భారీ సంఖ్యలో భక్తులు వచ్చి పండ్లు కొనుగోలు చేసి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు అందజేత

### పరీక్ష ఫలితాల్లో పదికి పది గ్రేడ్ వచ్చిన విద్యార్థులకు 5000 రూపాయల నగదు బహుమతి.

### సామజిక సేవలో అల్లూరి శ్రీనాథ్ రెడ్డి.

గన్నేరువరం, వెలుతురు, మార్చి 07:
మండలంలో పలు సేవా కార్యక్రమాలలో ముందుకు వెళుతున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి గన్నేరువరం మండలంలోని జంగపల్లి, గన్నేరువరం, జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 116 మంది విద్యార్థిని విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, హాల్ టికెట్ కవర్స్ అందజేశారు. ఈ సందర్భంగా అల్లూరి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో



చదువుతున్న విద్యార్థులు ఆత్మ స్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని మంచి మార్కులతో విజయాలు అందుకోవాలని అన్నారు. పరీక్షలో టెన్ బై టెన్ గ్రేడ్ వచ్చిన విద్యార్థులకు 5 వేల రూపాయల బహుమతి అందజేస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, షీలా, శ్రీలత, గంట గౌతం, సాయి దీప్, పొన్నాల



సంతోష్, సంతోష్ రెడ్డి, జంగాపల్లి ఉపాధ్యాయులు శారద, రమేష్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com